jాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :358 పేజీలు 8 వెల : 5 బుధవారం 17 సెప్టెంబర్ 2025




# రైతుల పట్ల జగన్ మొసలి కన్నీరు

### మంత్రి అచ్చెన్నాయుడు విమర్శలు



అమరావతి: రైతుల పట్ల జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులంటే ఏమాత్రం ప్రేమలేదని ధ్వజమెత్తారు. రైతాంగం అభివృద్ధిపై చిత్తశుద్ధిలేని జగన్ అబద్ధపు సానుభూతి నటన కనపరుస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం అమరావతి వేదికగా మీడియాతో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. జగన్ పాలనలో రైతులు కంటతడి పెట్టారని విమర్శించారు. జగన్‌కు పంట మద్దతు ధర విధానం తెలుసా అని ప్రశ్నించారు. రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదని, క్షేత్రస్థాయిలో ఫలితాలు చూపించాలని సవాల్ విసిరారు. ఉల్లి, టమాటా రైతుల దీనస్థితి అంటూ జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. రైతుల కష్టాలను నిజంగా పట్టించుకునే హృదయం జగన్‌కి ఉంటే.. తన పాలనలో రైతులను ఎందుకు దోపిడీకి గురి చేశారని ప్రశ్నించారు మంత్రి అచ్చెన్నాయుడు. రైతుల పట్ల కనీసం చిత్తశుద్ధి లేని జగన్ ఇప్పుడొచ్చి అబద్ధపు సానుభూతి నటన కనపరుస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉల్లి, టమాటా రైతుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేసి, మద్దతు ధర చెల్లించిందని గుర్తు చేశారు. మద్దతు ధరలు, రైతుల గురించి మాట్లాడే కనీస అర్హత జగన్‌కు లేదని ఫైర్ అయ్యారు. రైతులకు అండగా నిలబడటం అంటే డ్రామాలు కాదని.. క్షేత్ర స్థాయిలో ఫలితాలు చూపించడమేనని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# రెండు నెలల్లో ఆన్‌లైన్‌లో వంద శాతం ఫైళ్లు

**ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తెస్తాం**

**రెవెన్యూ శాఖ పనితీరు పెరగాల్సిందే**

**రెవెన్యూలో త్వరితగతిన టెక్నాలజీ ఇంటిగ్రేషన్ పూర్తి**

**జనవరి నుంచి ఉధృతంగా స్వచ్ఛాంధ్రప్రదేశ్**

**చేతివృత్తులు, కులవృత్తులకు ఇతోధిక ప్రోత్సాహం**

**రెండోరోజు కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు**



అమరావతి,సెప్టెంబర్16(ఆర్ఎన్ఎ): రెండు నెలల్లో వంద శాతం ఫైళ్లు ఆన్‌లైన్‌లో ఉండాల్సిందేనని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మ్యానిపులేషన్ లేకుండా ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తెస్తామన్నారు.
:డేటా లేక్, ఆర్టీజీఎస్ లెన్స్, అవేర్ 2.0 అంశాలపై రెండోరోజు కలెక్టర్ల సదస్సులో చంద్రబాబు సమీక్షించారు. ఎన్నిసార్లు చెబుతున్నా రెవెన్యూశాఖ సంతృప్త స్థాయిలో సేవలు అందించట్లేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీ- ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తామన్నారు. నెక్స్ట్ జెన్ టెక్నాలజీ వైపు మనం ముందడుగు వేయాలని ఈ సందర్భంగా కలెక్టర్లకు చంద్రబాబు సూచించారు. ఆర్టీజీ జిల్లా కేంద్రాలు అక్టోబర్ చివరి నాటికి సిద్ధమవుతాయని చెప్పారు. ఇకపోతే రాష్ట్రంలో జనవరి నుంచి వ్యర్థం అనేది ఎక్కడా కనిపించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్వచ్ఛభారత్ కోసం ఏ జిల్లాలో పైలట్ ప్రాజెక్టు చేపట్టినా..అది రాష్ట్రమంతా వర్తింపజేయాలని సూచించారు. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్రప్రదేశ్‌ను ఉద్యమంగా చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్ల నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించారు. కలెక్టర్ల సదస్సులో స్వచ్ఛాంధ్ర, అటవీ, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో వెదురుతో చేసే ఉత్పత్తుల కోసం ఓ కార్యక్రమాన్ని రూపోందించాలని కోరారు. వెదురు ఉత్పత్తులు చేసేవారికి వెదురును సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. చేతివృత్తులు, కులవృత్తులు దెబ్బతినకుండా కాపాడాలన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం సమయంలో కాలువల కోసం మళ్లీ తవ్వకుండా పైపులైన్లు పెట్టేలా ఎస్ఓపీ చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అర్బన్ సౌకర్యాలతో మోడల్ పంచాయతీలను తీర్చిదిద్దాలని ఆదేశించారు. స్వచ్ఛత అంటే.. శుభ్రత ఒక్కటే కాదు, ప్రజల ఆలోచన కూడా మారాలన్నారు. సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 తేదీ వరకు స్వచ్ఛతాహీ సేవ చేపట్టాలని తెలిపారు. సర్క్యులర్ ఎకానమీ పాలసీలు జరగాలన్నారు. ఐదు జోన్లలో ఐదు సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు- చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు ఉన్నా..
డ్రెయిన్లు సరిగ్గా లేవని మేజిక్ డ్రైన్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు.. రెవెన్యూలో టెక్నాలజీ ఇంటిగ్రేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ, భూములు, ఆదాయార్జన శాఖలపై కలెక్టర్ల సదస్సులో చర్చించారు. సింహాచల భూముల పంచ గ్రామాల సమస్యను తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులు పెద్దమొత్తంలో పరిష్కారం అవుతాయని తెలిపారు పోలీసు, రెవెన్యూ విభాగానికి వచ్చిన ఫిర్యాదులో 70 శాతం మేర ఉన్నాయని గుర్తుచేశారు. ఆర్ఓఆర్‌కు సంబంధించిన ఫిర్యాదులే ఎక్కువగా ఉన్నాయని వివరించారు. గత పాలకుల తప్పులతో ఈ స్థాయిలో ఏపీలో రెవెన్యూ, భూ వివాదాల ఫిర్యాదులు వచ్చాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



## సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

**మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి**

**సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై సమీక్ష**

**రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి సూచన**

నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు.

2లో..



# రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి ఆలయాల నిర్మాణం

**23న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ**

**బ్రహ్మోత్సవాల్లో సిఫార్సు లేఖల దర్శనాలు రద్దు**

**24 చంద్రబాబు దంపతులు శ్రీవారికి పట్టువస్త్రాల సమర్పణ**

**ఇస్రో సహకారంతో భక్తుల సంఖ్యను గణనకు నిర్ణయం**

**టిటిడి పాలకమండలి పలు కీలక నిర్ణయాలు**

2లో..

చిన్నపిల్లలు తప్పిపోకుండా జియో ట్యాగింగ్ విధానం అమలు చేయబోతున్నాం అని బీఆర్ నాయుడు తెలిపారు. అంతకుముందు ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులతో కలిపి శ్రీవారి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్-2025ని బీఆర్ నాయుడు విడుదల చేశారు.తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు- చేస్తున్నట్లు- టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు.

# జిఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

**ధరల వివరాలను వ్యాపారులు డిస్‌ప్లే చేయాలి**

**ట్రేడర్స్ అసోసియేషన్లకు భట్టి సూచన**



హైదరాబాద్: జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వస్తువులు, సేవల పన్ను రేట్ల సవరణ తర్వాత డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్ఆర్డీలో ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జీఎస్టీ పన్నుల తగ్గింపు, దాని ప్రయోజనాలు ప్రజలకు ఎలా చేరాలనే అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విధానపమైన నిర్ణయాలు ఎన్ని తీసుకున్నా.. వాటి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందాలని ఆయన అన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే తీసుకున్నామని తెలిపారు. మధ్యతరగతి ప్రజలు, రైతులకు ఉపయోగపడే వస్తువులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గించిన వస్తువుల ధరల వివరాలను వ్యాపారులు తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. షోరూమ్‌ల ముందు కచ్చితంగా రేట్ల ధర పట్టికలు పెట్టాలని.. అప్పుడే, ప్రజలకు ప్రభుత్వ నిర్ణయంపై అవగాహన వస్తుందని ఆయన కోరారు.
అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశంపైన అయినా చర్చించడానికి సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. వ్యాపారస్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, తక్షణమే స్పందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో వ్యాపారులు కలిసి పనిచేసి జీఎస్టీ సవరణ ప్రయోజనాలను ప్రజలకు చేర్చాలని ఆయన కోరారు.



## బయ్యారం ఉక్కుపై నిర్ణయం తీసుకోండి

**కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేయండి**

**కేంద్రమంత్రులను కోరిన మంత్రి తుమ్మల**

2లో..

# రాజ్యాంగంపై బిజెపికి గౌరవం లేదు

### పాక్‌తో క్రికెట్ ఆడడంపై కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్:భారత రాజ్యాంగంపైన, సుప్రీంకోర్టుపైన బీజేపీకి ఏమాత్రం గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పహల్గాం మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడటం బీజేపీ కపట దేశభక్తికి నిదర్శనమని మంగళవారం ఉదయం కేటీఆర్ ఓ ట్వీట్ చేశారు. వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను బీఆర్ఎస్ స్వాగతించడాన్ని బీజేపీ విమర్శిస్తోంది. బీజేపీది నకిలీ జాతీయవాదమని, తమది ఆచరణలో, ఆత్మలో నిజమైన జాతీయ వాదమని స్పష్టంచేశారు. కులం, మతం, వర్గం చూడకుండా ప్రతి భారతీయుడిని సమానంగా ఆదరించడమే తమ దృష్టిలో నిజమైన జాతీయవాదం అన్నారు. జాతీయవాదానికి, దురహంకార దేశభక్తికి మధ్య ఉన్న తేడాను తెలుసుకోవడమే అసలైన దేశభక్తి అని చెప్పారు. పహల్గాం దారుణ మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడించిన బీజేపీకి బీఆర్ఎస్ దేశభక్తి గురించి ప్రశ్నించే నైతిక అర్హత లేదని విమర్శించారు.పాక్ ప్రేరేపిత ఉగ్రదాడిలో మరణించిన 26 మంది అమాయకుల నెత్తురు తడి ఇంకా ఆరకముందే ఆ దేశంతో క్రికెట్ ఆడేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒప్పుకోవడం ఆ పార్టీ నకిలీ జాతీయవాదం, కపట దేశభక్తికి తిరుగులేని సాక్ష్యం అన్నారు. పహల్గాం బాధిత కుటుంబాలు తీవ్రంగా వ్యతిరేకించినా ఏ మాత్రం పట్టించుకోకుండా కోట్లాది భారతీయులను మోదీ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆరోపించారు.

# పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దు

**గ్రూప్-1 ర్యాంకర్లు కష్టపడి చదివారు**

**వారిని చులకన చేసి మాట్లాడడంసరికాదు**

**మీడియా సమావేశంలో ర్యాంకర్ల తల్లిదండ్రుల ఆవేదన**

2లో..



ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

హైదరాబాద్: పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో మంగళవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖతో కలిసి మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఐలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జటిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు- గుర్తించి వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు. వీరికి రైతు భరోసా, రైతు భీమా తదితరాలను రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వేల ఎకరాలు అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## రైతు పథకాలను ఒకే గొడుకు కిందకు తేవాలి

న్యూఢిల్లీ: రైతులందరికీ ఉపయోగపడే విధంగా పథకాలన్నిటిని ఒకే గొడుగు కిందకు తీసుకు రావాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. దేశ రైతాంగానికి ఉపయోగపడే పాలసీలను రూపొందించే కార్యక్రమం ఏర్పాటు- చేసినందుకు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ని ఈ సందర్భంగా అభినందిస్తున్నానని పేర్కొన్నారు.మంగళవారం నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ అగ్రికల్చర్ రబీ క్యాంపెయిన్ - 2025ను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో పలు రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులు, కార్యదర్శులు, వ్యవసాయ శాఖ నిపుణులతో నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రైతును ఏ రకంగా కాపాడాలి, రైతు ఆదాయాన్ని ఏ రకంగా పెంచాలి, భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో కొన్ని అంశాలపై ప్రస్తావించడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 1960లో చేసిన విత్తన చట్టం ఇప్పటికీ కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు ఈ అంశాన్ని ఎందుకు పున: పరిశీలించలేదని ప్రశ్నించారు. దానివల్ల విత్తన కంపెనీలు దగా, మోసం చేసిన రైతులు నష్టపోయిన ఏ మాత్రం వెసులుబాటు- లేదని తెలిపారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో నూతన విత్తన చట్టాన్ని, భారత రైతాంగానికి శ్రేయస్సు చేకూర్చే విధంగా అంగీకరించాలని సూచించారు. భారతదేశంలోనే ఎక్కువ ఎకరాల్లో పామాయిల్ సాగుచేసే రాష్ట్రంగా తెలంగాణ ముందంజలో ఉందని ఉద్ఘాటించారు. పామాయిల్‌పై విధించిన ఇంపోర్ట్ ట్యాక్స్‌ను పెంచి భారత రైతులకు ఆయిల్ ఫామ్ వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా చేయాలని ఆకాంక్షించారు. వ్యవసాయానికి సంబంధించి కేంద్రంలో అనేక స్కీంలు అమల్లో ఉన్నాయని పేర్కొన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. తెలంగాణలో చేపట్టిన రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, 24 గంటల విద్యుత్ ఏ రాష్ట్రంలో జరుగని విధంగా రైతు సంక్షేమ కార్యక్రమాలు మన రాష్ట్రంలో జరుగుతున్నాయని వివరించారు. వీటిని దేశవ్యాప్తంగా అమలు చేయాలని సూచించారు. ఫెర్టిలైజర్స్‌ను రేషనలైజ్ చేయకపోవడంతో భూసారం పడిపోతుందని తెలిపారు. ఫలితంగా యూరియాను సరిగా సరఫరా చేయలేకపోతున్నారని అన్నారు. ఇందువల్ల రైతన్నకి యూరియా కొరత వచ్చిందని చెప్పుకొచ్చారు. విదేశాల నుంచి యూరియా దిగుమతులపై కేంద్రప్రభుత్వం ఆధారపడిందని వెల్లడించారు. ఇక్కడ ఉన్న ఫ్యాక్టరీలు సైతం పనిచేయలేకపోయాయని అన్నారు. సరైన సమయంలో యూరియా సరఫరా చేయకపోవడంతో దిగుబడి తగ్గుతుందనే అపోహతో అన్నదాతలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఫెర్టిలైజర్స్‌ను రేషనలైజ్ చేసి రేట్లు- తగ్గించాలని సూచించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. అలాగే, యూరియా కొరతపై కేంద్ర సహాయ మంత్రి అనుప్రియ పటేల్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం కలిశారు. యూరియా కొరత అంశంలో సహాయం అందిస్తామని అనుప్రియ పటేల్ చెప్పారని అన్నారు. ఈ వారంలో 80,000 మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు ఇచ్చారని, మరో 40,000 వేల మెట్రిక్ టన్నులు ఇవ్వాలని కోరానని చెప్పారు. ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఈ ఖరీఫ్‌లో అవసరం ఉందని తెలిపారు. యూరియా ఇస్తే రబీకి కూడా తాము ఎ÷-లాన్ చేసుకోగలుగుతామని అన్నారు. రబీలో ఇచ్చిన ఎ÷-లాన్ సైతం అమలు అయ్యేలా చూడాలని కోరారు. ఈ వారంలో మరో 40 వేల మెట్రిక్ టన్నులు ఇస్తామని అనుప్రియ పటేల్ హామీ ఇచ్చారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# బయ్యారం ఉక్కుపై నిర్ణయం తీసుకోండి

న్యూఢిల్లీ: బయ్యారం ఉక్కును వినియోగించి తెలంగాణకు న్యాయం చేయాలని కేంద్ర ఉక్కు శాఖమంత్రి కుమారస్వామిని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరారు. ఢిల్లీలో తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ఉక్కు శాఖమంత్రి కుమారస్వామితో తుమ్మల మంగళవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా బయ్యారం స్టీల్ ప్లాంట్ గురించి ఈ సమావేశంలో మాట్లాడారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సమస్య అని పేర్కొన్నారు. అక్కడ ఉన్న మినరల్‌ను ఏ విధంగా ఉపయోగించుకుంటారో కేంద్రప్రభుత్వం పరిశీలించి తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అలాగే, కేంద్రపౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును కూడా మంత్రి తుమ్మల కలిశారు . కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు- చేయాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటు- చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారని అన్నారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలకు భూ సేకరణ పూర్తయిందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్య గా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు. జాతికి వెలుగులు అందించే సింగరేణి గనులు.. హెవీ వాటర్ ప్లాంట్..ఐటీ-సీ ,బీ. పీ.ఎల్ సంస్థలతో పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అటవీ ప్రాంతంతో ఎకో టూరిజం కు కేరాఫ్ గా నిలిచింది.దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ-

కొత్తగూడెం లో ఏర్పాటు- చేశాం.గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల పారిశ్రామికంగా విద్యా పరంగా టూరిజం పరంగా జిల్లా ఎంతో పురోగతి చెందే అవకాశం ఉందని, దేశ విదేశాల నుంచి భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటు-ందని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం లో చొరవ తీసుకోవాలని రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల సవివరంగా తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చేపట్టాల్సిన పనులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు.

# రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి ఆలయాల నిర్మాణం



తిరుమల: రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి ఆలయాలను నిర్మించాలని తితిదే ధర్మకర్తల మండలిలో నిర్ణయించారు. ఒక్కో అసెంబ్లీ స్థానంలో 6 ఆలయాల వరకు నిర్మిస్తామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. ధర్మకర్తల మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన మీడియాకు వెల్లడించారు. మతమార్పిడుల కట్టడికి శ్రీవాణి ట్రస్టు నిధులతో ఆలయాలు నిర్మిస్తామన్నారు. ప్రధానంగా శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించినట్లు- తెలిపిన ఆయన.. తొలిసారిగా బ్రహ్మోత్సవాలను ఇస్రో పరిశీలించబోతున్నట్లు- చెప్పారు. ఈనెల 23న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది. 24 నుంచి అక్టోబరు 2 వరకు బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు- చేస్తున్నాం. ఈనెల 24న మీనలగ్నంలో ధ్వజారోహణం, అనంతరం సీఎం చంద్రబాబు దంపతులు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. పది రోజులపాటు సిఫార్సు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయబోతున్నట్లు వెల్లడించారు. ఈనెల 28న శ్రీవారి గరుడసేవకు 3 లక్షల మందికి పైగా వస్తారని అంచనా వేస్తున్నాం. చిన్నపిల్లలు తప్పిపోకుండా జియో ట్యాగింగ్ విధానం అమలు చేయబోతున్నాం అని బీఆర్ నాయుడు తెలిపారు. అంతకుముందు ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులతో కలిపి శ్రీవారి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్-2025ని బీఆర్ నాయుడు విడుదల చేశారు.తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు- చేస్తున్నట్లు- టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. తిరుమల అన్నమయ్య భవన్ లో మంగళవారం ఛైర్మన్ అధ్యక్షతన టిటిడి పాలక మండలి సమావేశం జరిగింది. అనంతరం ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తో కలిసి ఛైర్మన్ మీడియాకు వివరించారు. తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జరుగనున్నాయి. భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నామని అన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా సెప్టెంబర్ 24వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వామివారికి పట్టు- వస్త్రాలను సమర్పిస్తారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు- చేపడుతున్నాం. అదే రోజు రాత్రి 9 గంటలకు శ్రీవారు పెద్దశేష వాహనంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. సెప్టెంబరు 25వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిఏసి- 5 శ్రీ వెంకటాద్రి నిలయాన్ని ప్రారంభిస్తారు. అదేవిధంగా 2026వ సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు ఇస్రో సహకారంతో శాట్ లైట్ ఆధారంగా భక్తుల సంఖ్యను గణన చేసేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా పుష్పాలంకరణలు, వివిధ దేవతామూర్తుల ఆర్చిలు, ఎల్ఇడి తోరణాలు, అన్ని ప్రధాన కూడళ్ళలో పెద్ద ఎల్ఇడి స్క్రీన్‌లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. బ్రహ్మోత్సల సందర్భంగా ఈ నెల 23వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు దివ్యాంగులు, వయోవృద్ధులు, ఎన్.ఆర్.ఐ, చిన్నపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలను రద్దు చేశారు. బ్రేక్ దర్శనాలు కేవలం ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే పరిమితం చేశారు.

ప్రతి రోజు 8 లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఈ నెల 28న గరుడ సేవ సందర్భంగా ఈ నెల 27వ తేదీ రాత్రి 9 గంటల నుండి 29వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు తిరుమలకు ద్విచక్ర వాహనాల రాకపోకలను రద్దు చేస్తున్నాం. అదేవిధంగా, అలిపిరి, శ్రీవారి మెట్టు- నడక దారులు 28వ తేదీన రౌండ్ ద క్లాక్ తెరిచే ఉంటాయి. తిరుమలలోని రద్దీ ప్రాంతాల్లో అదనపు సిసి కెమెరాలు ఏర్పాటు- చేస్తున్నాం .ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు స్వామివారి వాహనసేవలను వీక్షించేలా హెచ్‌డి క్యాలిటీతో నాణ్యంగా ప్రత్యక్ష ప్రసారం చేస్తాం. గరుడసేవనాడు 4 లక్షల మజ్జిగ ప్యాకెట్లు- భక్తులకు అందించేందుకు చర్యలు తీసుకున్నాం. తిరుమలలో భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా ఫల పుష్ప ప్రదర్శన, ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు- చేస్తున్నాం. అదే విధంగా, కర్ణాటక రాష్ట్రం బెలగావిలోని కొలికోప్ప గ్రామంలో శ్రీవాణి ట్రస్టు నిధులతో 7 ఎకరాలలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి

ఆలయాన్ని నిర్మించేందుకు

ఆమోదించాం. గుంటూరు

జిల్లా తుళ్ళూరు మండలం అనంతవరం గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో రూ. 7.20 కోట్లతో రాజగోపురం, ముఖ మండపం, శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారికి ఆభరణాలు, అదేవిధంగా ఆలయంలో తాగు నీటి సౌకర్యం, ఆర్చి, మరుగుదొడ్లు, తదితర అభివృద్ధి కార్యక్రమాలు దశలవారిగా చేపట్టేందుకు నిర్ణయం. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురంలోని శ్రీ పట్టాభిరామస్వామివారి ఆలయ పుష్కరిణి, కల్యాణ వేదిక మండపం, రాజగోపురం, ఆర్చి, కల్యాణ మండపం తదితర అభివృద్ధి పనులకు రూ.5.73 కోట్లు-, తరిగొండలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి పుష్కరిణి పునః నిర్మాణానికి రూ.1.50 కోట్లతో పనులు చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన బద్రి వెంకటరెడ్డి, బద్రి విష్ణువర్ధన్ రెడ్డిలు గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం కాజా గ్రామంలో సర్వే నంబరు 141-

# పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దు



హైదరాబాద్: పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దని గ్రూప్-1 ర్యాంకర్ల తల్లిదండ్రులు కోరారు. తమ పిల్లలు కష్టపడి చదివి ర్యాంకులు సాధిస్తే కోట్లు పెట్టి కొన్నారని అభాండాలు వేస్తున్నారని వాపోయారు. రూ.3 కోట్లు- ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నారని కొందరు ఆరోపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంత డబ్బే ఉంటే తమ పిల్లఉ ఉద్యోగాలు కొనుక్కోవాల్సిన ఖర్మ లేదన్నారు.

ఇటీవలి హైకోర్టు తీర్పు, వస్తున్న ఆరోపణల నేపథ్యంలో గ్రూప్-1 ర్యాంకర్లు, వారి తల్లిదండ్రులు కొందరు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈనెల 9న గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. గ్రూప్-1 పరీక్షల నిర్వహణ, మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని వాటిని రద్దు చేయాలని కోరుతూ కొందరు, వాటిని రద్దు చేయరాదంటూ మరికొందరు దాఖలు చేసిన 12 పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు.. 222 పేజీల తీర్పును వెలువరించింది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు మీడియా సమావేశం నిర్వహించారు.అసత్య ఆరోపణలతో మనోవేదనకు గురిచేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు.గ్రూప్-1 పరీక్షల వివాదాన్ని రాజకీయం చేయొద్దని,. కొందరు నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఆరోపణలు చేసేవారు వాటిని నిరూపించాలన్నారు. అప్పులు చేసి, ఓ పూట తిని.. మరో పూట తినక రెక్కలు ముక్కలయ్యేలా మా పిల్లలను కష్టపడి చదివించాం. ఎన్నో త్యాగాలు చేసి చదివిస్తే రూ.3 కోట్లు- ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నట్లు నిందలు వేస్తున్నారు. మాకు అంత స్థోమత లేదు. మీ రాజకీయాల కోసం మా పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దని వేడుకున్నారు. అంతటి స్థోమతే ఉంటే ఈ ఉద్యోగాల కోసం వెంపర్లాడమని అన్నారు. పోస్టులు కొన్నామన్న ప్రచారంతో మా పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. అవమానాలకు గురవుతున్నారని,పోస్టులు కొనుక్కున్నామన్న ఆరోపణలపై ఎలాంటి విచారణకైనా మేం సిద్ధం అన్నారు. నిందలు వేసి మమ్మల్ని మనోవేదనకు గురిచేయొద్దు. అన్ని పార్టీల నేతలు సహకరించి మా బాధలు అర్థం చేసుకోవాలి. లేనిపోని దుష్ప్రచారాలు వ్యాప్తి చేయకుండా వాస్తవాలను తెలియ పరచాలని కోరారు. మా పిల్లలు ఎంతో కష్టపడి గ్రూప్-1 ర్యాంక్ సాధించారు. హైకోర్టు మాకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరారు. భర్త చనిపోతే ఓ పాఠశాలలో రూ.10వేల జీతానికి పనిచేస్తున్నా. రూ.30వేలు ఎప్పుడూ కళ్లతో చూడలేదు. రూ.3 కోట్లకు ఉద్యోగం కొన్నట్లు- నిరూపిస్తే నా మరణ శాసనం నేనే రాసుకుంటా. మా అబ్బాయికి అలాంటి ఉద్యోగం కూడా వద్దని 366వ ర్యాంకర్ తల్లి కన్నీటి పర్యంతమవుతూ చెప్పింది. ఎంతో కృషి పట్టుదలతో ర్యాంక్ సాధిస్తే.. కొంతమంది స్వార్థపరులు గ్రూప్-1ను రాజకీయం చేస్తున్నారు. ఓపిక, సహనంతో ఉన్నాం.. ఇప్పుడు చాలా బాధగా ఉంది. రూ.3కోట్లు- కాదు.. రూ.30లక్షల బ్యాంక్ బ్యాలెన్స్ కూడా చూడలేదు. రాత్రీపగలు

తేడా లేకుండా కూలి పనులు చేసుకుని చదివించాం. ఆధారాలతో ఆరోపణలు

చేయండని 67వ ర్యాంకర్ తల్లి లలిత ఆవేదన చెందారు. రాజకీయ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఎన్నో త్యాగాలు చేసి చదివిస్తే రూ.3 కోట్లకు ఉద్యోగాలు కొన్నామని నిందలు వేస్తున్నారు. ఫలితాలు వచ్చాక కొత్తగా ఈ రాజకీయం చేస్తున్నారు. నిందలు వేసి మమ్మల్ని మనోవేదనకు గురిచేయొద్దని, 46వ ర్యాంకర్ తండ్రి ఆవేదన చెదారు. ఉద్యోగం అమ్మింది ఎవరు? కొన్నది ఎవరో ఆధారాలు చూపించాలి. నా కుమారుడికి గతంలో ఎస్సై ఉద్యోగం వస్తే గ్రూప్-1 కోసం చదివాడు. ఇప్పుడు ఇలా

# మిస్టరీ మరణాలు గుట్టు తేలేనా అంతు చిక్కని ఆ నలుగురి మరణాలు

తిరుపతి: తిరుపతి జిలలా పాకాల అడవిలో బయటపడిన మృతదేహాలు స్థానికంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. పాకాల మండలం గాదంకి టోల్‌ప్లాజా సమీపంలోని అడవిలో 2 మృతదేహాలు లభ్యమైనట్లు- తెలిపారు. అయితే.. మృతదేహాల పక్కనే 2 గోతులు తీసి పూడ్చిన ఆనవాళ్లు ఉన్నట్లు- పేర్కొన్నారు. ఆ రెండు గోతుల్లో చిన్నారుల మృతదేహాలు ఉన్నట్లు- అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులను పాతిపెట్టిన చోట మంగళవారం తవ్వకాలు జరపనున్నట్లు- పోలీసులు వెల్లడించారు. తిరుపతి సమీపంలోని పాకాల అడవిలో ఈనెల 14న మృతదేహాలను పోలీసులు గుర్తించారు.

అందులో ఓ మృతదేహం పాండిచ్చేరికి చెందిన కలై సెల్వన్‌దే అని తేలింది. అదే ప్రదేశంలో లభించిన మృతదేహాలను అతడి వదిన జయమాలిని, ఆమె ఇద్దరు కుమార్తెలవని గుర్తించారు. నలుగురి మరణాలను హత్యలుగా పోలీసులు భావిస్తున్నారు. కాగా, మృతురాలు తన భార్య అంటూ.. వెంకటేశన్ అనే వ్యక్తి పోలీసులను ఆశ్రయించాడు. హత్యలకు వివాహేతర సంబంధమే కారణంగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పాకాల అడవిలో బాగా కుళ్లిన స్థితిలో మృతదేహాలు బయటపడ్డాయి. పశువుల కాపర్లు మృతదేహాలను చూసి, పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అక్కడ ఓ వ్యక్తి మృతదేహం చెట్టుకు వేలాడుతుండగా, పక్కనే వస్త్రం కప్పి ఉన్న మహిళ శవం ఉంది. ఆ పక్కనే మరో రెండు గోతులు తీసి పూడ్చిపెట్టిన ఆనవాళ్లూ కనిపించాయి. అందులో చిన్నారుల మృతదేహాలు ఉండొచ్చని అనుమానిస్తున్నారు. గుంతలు తవ్వేందుకు ఉపయోగించిన పార సమీప చెట్లపొదల్లో లభ్యం అయ్యాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అయితే వారి మరణాలకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

# విమోచనంటేనే పాలకుల్లో వణుకు !

తెలంగాణ విమోచనోత్సవాల నిర్వహణలో ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఎవరికివారు ఇష్టం వచ్చినట్లుగా జరుపుకుంటున్నారు. విమోచనోత్సవంతో లబ్ది పొందాలన్న భావనలో అన్ని రాజకీయ పార్టీలు ఉన్నాయి. ఒక్క కమ్యూనిస్టులు మాత్రమే దీనిపై బలంగా నిలబడ్డారు. అధికారికంగా విమోచనోత్సవం జరపాలని కోరుతున్నారు. అయినా అధికార పార్టీ కాంగ్రెస్ ఇందుకు సుముఖంగా లేదు. కేవలం ప్రజాపాలనతో విమోచన దినోత్సవాన్ని గట్టెక్కించాలని చూస్తోంది. కెసిఆర్ అధికారంలో ఉన్న పదేళు కేవలం సమైక్యతా దినోత్సవం పేరిట ముగించారు. ఇప్పుడు ప్రజాపాలనతో సాగిస్తున్నారు. నిజానికి కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, బిజెపిలు రకరకాలుగా దీనిని నిర్వహిస్తున్నారు. కేవలం ముస్లిం ఓటు బ్యాంక్ కోసం బిజెపి, కమ్యూనిస్టులు మినహా మిగతా పార్టీలు నానా గడ్డీ కరుస్తున్నాయనడానికి విమోచన దినోత్సవాన్ని ఉదాహరణగా తీసుకోవాలి. ఇకపోతే ఏదో రకంగా అటు కేంద్రం ఇటు రాష్ట్రం వేర్వేరుగా... వేర్వేరు పేర్లతో ఉత్సవాలను నిర్వహించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చెప్పుకోవాలి. నిజానికి ఇందులో సిగ్గు పడాల్సిన, భయపడాల్సిన పనిలేదు. నిజాం రాజరికం కనుమరుగు చేస్తూ భారత్‌లో విలీనమైన సెప్టెంబర్ 17న ఉత్సవాలు జరుపుకోవడం నేటివరకు అధికారికం గా జరగలేదు. కేవలం మహారాష్ట్ర, కర్నాటకలో మాత్రమే ఈ ఉత్సవాలు జరిపేవారు. అనూహ్యంగా కేంద్రం విమోచనోత్సవాలు జరపాలని మూడేళ్ల క్రితం నిర్ణయిం తీసుకోవడంతో నాటి తెలంగాణలోని కెసిఆర్ ప్రభుత్వం కూడా దిగిరాక తప్పలేదు. ఈ యేడు యధావిధిగానే బిజెపి తనవంతుగా కార్యక్రమం చేపట్టింది. రాజ్‌నాథ్ సింగ్ ఈయేడు అతిథిగా వస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనా దినోత్సవం పేరిట జండావందనం నిర్వహిస్తోంది. కానీ విమోచనోత్సవాలు అని నిర్వహించడం లేదు. కేంద్రం మాత్రం సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో విమోచనోత్సవాలకు శ్రీకారం చుట్టింది. దీంతో హైదరాబాద్ లో జరిగే ఉత్సవాల్లో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జెండా ఎగురేస్తారని అన్నారు. రాంజీ గోండు త్యాగానికి ప్రతిఫలం, తెలంగాణ విమోచన దినోత్సవంగా బిజెపి గుర్తు చేస్తోంది. ఒకే చెట్టుకు అత్యంత కిరాతకంగా వెయ్యి మంది తెలంగాణ ప్రజలను ఒకేసారి ఉరితీసిన నిర్మల్ వెయ్యి ఉరుల మర్రి ఘాతుకంలో అమరవీరులైన మన పూర్వీకులకు నివాళులు అర్పించనుంది. ఆదివాసుల ఉనికిని ప్రశ్నార్థకంగా మారుస్తున్న నిజాం - రజాకార్లపై, బ్రిటిష్ సైన్యం పై గెరిల్లా యుద్ధం చేసిన మన రాంజీగోండు పోరాట స్ఫూర్తిని స్మరించుకుందాం అంటూ పిలుపునిస్తోంది. తెలంగాణ విమోచన దినోత్సవ ఉత్సవాల్లో పాల్గొందాం, తెలంగాణ చరిత్రను తరువాతి తరానికి అందిద్దాం. అన్న నినాదంతో బిజెపి ఏటా ఉత్సవాలను నిర్వహిస్తోంది. ఈయేడు కూడా పరేడ్ గ్రౌండ్‌లో విమోచనో త్సవాలను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభిస్తారు. నిజానికి తెలంగాణ విముక్తి కోసం ఎందరో పోరాడారు. ఎందరో మహిళలు తమ మాన,ప్రాణాలను

పోగట్టుకున్నారు. రజాకార్ల దాష్టీకానికి ఎందరో బలయ్యారు. సర్వస్వాన్ని త్యాగం చేసిన కొమురం భీం, రాంజీ గోండు, తుర్రేబాజ్ ఖాన్, షోయబుల్లాఖాన్, వందేమాతరం రామచంద్రరావు, నారాయ ణరావ్ పవార్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, దాశరథి సోదరులు, కాళోజీ నారాయణరావు, పీవీ నరసింహారావు వంటి ఎందరో మహానుభావులను స్మరించుకునేందుకు ఇదొక సరైన సమయం. అలాగే ఎందరో పోరాట యోధులను గురించి గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. త్యాగాలను తర్వాతి తరాలకు అందజేసేలా చరిత్రను అందుబాటులోకి తీసుకుని రావాలి. పాఠ్యాంశాలుగా ముద్రించాలి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని జరుపుకోలేక పోవడానికి పూర్తిగా రాజకీయ దివాళాకోరుతనం తప్ప మరోటి కాదు. ఘనమైన తెలంగాణ చరిత్రను మరుగున

ఉదయం


# శిరివెళ్లలో దేవుని ఆవు అంత్యక్రియలు హిందూ సోదరుల ఏకతకు నిదర్శనం

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



నంద్యాల జిల్లా శిరివెళ్ల మండల కేంద్రంలో ఓ దేవుని ఆవు అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం నాడు నాయి బ్రాహ్మణ కాలనీలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆవు మృతి చెందిన విషయాన్ని గ్రామస్థులు వెంటనే సమాజ సేవకుడు గంతి పార్థుడు కు తెలియజేశారు. గంతి పార్థుడు ఆధ్వర్యంలో గ్రామంలోని హిందూ సోదరులు కులమత భేదాలకు అతీతంగా ముందుకు వచ్చి సాంప్రదాయబద్ధంగా ఆవుకు శాస్త్రోక్త అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమానికి పాల్గొన్న అందరూ ఆర్థికంగా సహకరించారు. అంత్యక్రియలు జరిపేందుకు అవసరమైన ఏర్పాట్లలో జేసీబీ , ట్రాక్టర్ సహాయం తీసుకొని సమగ్రంగా నిర్వహించారు. గ్రామస్థులు కలిసికట్టుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేవుని ఆవుకు అంత్యక్రియలు నిర్వహించడం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ముందడుగు వేసి సాంప్రదాయబద్ధంగా ఆవుకు శాస్త్రోక్త అంత్యక్రియలు నిర్వహించిన హిందూ సోదరులను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ సంఘటన గ్రామంలోని ఏకత , సామరస్యానికి ఒక మాదిరిగా నిలిచిందని గంతి పార్థుడు వ్యాఖ్యానించారు.

## పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలి

**జొన్నగిరి గ్రామపంచాయతీ యందు ఇళ్ల స్థలాల విస్తీర్ణాన్ని కొలిచిన అధికారులు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్**



జొన్నగిరి గ్రామపంచాయతీ నందు నివసిస్తున్న గ్రామ ప్రజలు సకాలంలో ఇంటి పన్నులను చెల్లించి గ్రామ పంచాయతీల అభివృద్ధి కొరకు సహకరించాలని జొన్నగిరి గ్రామ పంచాయతీ సెక్రెటరీ నారాయణ స్వామి తెలియజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం రోజున జొన్నగిరి గ్రామ పంచాయతీలో గల దేశాయి తాండ నందు అధికారులు ఇళ్ల స్థలాలు,ఖాళీ స్థలాల విస్తీర్ణాన్ని కొలిచారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో మాట్లాడుతూ కొలతల ఆధారంగా గ్రామంలో నివసించే ప్రజలు గ్రామ పంచాయతీకు పన్నులు చెల్లించడం ద్వారా గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయవచ్చని వారు తెలియజేశారు. గ్రామపంచాయతీలో నెలకొన్న విద్యుత్ దీపాలు,త్రాగునీటి సమస్య,డ్రైనేజీ సమస్య తదితర వంటి సమస్యలను పన్నుల రూపంలో వచ్చిన పంచాయతీ నిధుల ద్వారా గ్రామాలను మరింత అభివృద్ధి చేయవచ్చని అధికారులు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామాలలో నివసించే ప్రజలందరూ సహకరించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రామాంజినేయులు,దేవేంద్ర,పద్మావతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరిబాబు నాయక్, గ్రామ పెద్దలు పెద్ద తిమ్మయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులను ఆశ్రయించిన డ్వాక్రా మహిళలు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు పట్టణం గౌరీ శంకర్ నగర్ లో డ్వాక్రా గ్రూప్ సభ్యులను బురిడీ కొట్టించిన రీసోర్స్ పర్సన్ భారతి...రెండు డ్వాక్రా సంఘాల సభ్యుల వద్ద నుండి పది లక్షల రూపాయలతో పరార్...ఆర్.పి భారతి ఫోన్ కు కూడా అందుబాటులో లేదంటూ బాధితుల ఆరోపణలు.

..పోలీసులను ఆశ్రయించిన డ్వాక్రా సంఘాల బాధితులు...

## కుటుంబ సభ్యులకు భరోసా

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ పట్టణం avr స్కూల్ విధికి చెందిన భూమా కుటుంబ వీరాభిమాని రసూల్ గత రాత్రి గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి గారు అక్కడికి వెళ్ళి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది...అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ భూమా కుటుంబం టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చిన టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి గారు...

# పొంచి ఉన్న ప్రమాదం పట్టించుకోని అధికారులు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



**అధిక వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న లింగాల వంక బ్రిడ్జి.**

**బిక్కుబిక్కుమంటు బ్రిడ్జిని దాటుతున్న వాహనదారులు.**

**అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన చర్యలు శూన్యమని ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు.**

తుగ్గలి మండల పరిధిలోని గల గిరిగెట్ల,అమీనాబాద్ గ్రామాల మధ్యలో లింగాల వాగు ప్రవహిస్తోంది. గత కొద్ది రోజులుగా కురిసిన వర్షాలకు లింగాల వాగు పై గల బ్రిడ్జి పూర్తిగా ధ్వంశమైంది. గిరిగెట్ల గ్రామం మీదుగా అమీనాబాద్,చెన్నంపల్లి, పగిడిరాయి,కడమకుంట్ల తదితర గ్రామాలకు వెళ్లాలంటే ఈ వాగును దాటుకొని వాహనదారులు వెళ్లాలి. గత కొద్ది రోజులుగా కురిసిన భారీ వర్షానికి బ్రిడ్జి కూలి రాకపోకలు నిలిచిపోయాయి. తాత్కాలికంగా వేసిన మట్టి బ్రిడ్జికి ఇరువైపులా కొట్టుకుపోవడంతో ఆటో,కారు వంటి వాహనాలపై వెళ్లాలంటే వాహనదారులు భయాందోళనకు గురవుతున్నట్లు వారు తెలియజేస్తున్నారు. ఏ సమయంలో ఏ ప్రమాదం సంభవిస్తుందో అని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. ఈ విషయం ఎన్నోసార్లు అధికారులు దృష్టికి తీసుకువెళ్లినా, వివిధ పత్రికలలో ప్రచురించినా కూడా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. కావున ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి బ్రిడ్జిని ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు.

# విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పు

**విద్యార్థులకు గుణాత్మకమైన విద్యా బోధనను అందించాలి: మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




విద్య వ్యవస్థలో ఒక విప్లవాత్మక మార్పు తెచ్చిందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం అబిడ్స్ లోని స్టాండ్లీ కాలేజీలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం -2025 సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరి చందన దాసరితో కలసి మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. గురుబ్రహ్మ గురువిష్ణు ,గురుదేవో మహేశ్వరని జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులకే దక్కుతుందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు తెచ్చిందని, ప్రతి విద్యార్థికి గుణాత్మకమైన విద్య బోధన అందించే దిశగా ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని మంత్రి సూచించారు. సెప్టెంబర్ 5 సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటాం ఆరోజు రాష్ట్రస్థాయి కార్యక్రమాలు ఉన్నందున హైదరాబాద్ జిల్లా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఈరోజు జరుపుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లాలో 108 మంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకుంటున్న వారందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

ఈ పురస్కారం నిరంతర శ్రమకి, అంకిత భావానికి దక్కిన గుర్తింపు మాత్రమేనని ఆయన అన్నారు.

ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకాలోని పాఠాలు చెప్పే యంత్రాలు కాదు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులని అన్నారు. విద్యార్థులలో జ్ఞానాన్ని నైతిక విలువలను క్రమశిక్షణ నింపి వారిని ఉత్తమ పౌరులుగా మార్చే మహోన్నతమైన బాధ్యత ఉపాధ్యాయులకే ఉంటుందని అన్నారు. విద్యార్థులే దేశ సంపద అని తరగతి గదిలో దేశ భవిష్యత్తు ఉన్నందున మీరు నాటే జ్ఞానబీజాలే రేపటి సమాజానికి ఫలాలను ఇచ్చే మహా వృక్షాలుగా విద్యార్థులు ఎదుగుతారని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం ఐటీ ఫార్మా రంగాలకే కాదని విద్య రంగానికి కూడా రాజధాని గా విలసిల్లుతుందని అన్నారు. జిల్లా అక్షర శాతం 83 కి పైగా ఉండడం మనందరికీ గర్వకరణమని అన్నారు.

జిల్లాలో 2300 పైగా పాఠశాలలు ఉన్నాయి 690 ప్రభుత్వ పాఠశాలలో సుమారు లక్ష మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారాని అలాగే 5 వేల మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యా బోధన అందిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడం డ్రాప్టన్ పూర్తిగా నివారించడం ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడం మన ముందున్న లక్ష్యమని ఈ లక్ష్య సాధనలో మీ అందరి భాగస్వామ్యం అత్యంత కీలకమని గుర్తు చేశారు. ప్రజాపాలన ప్రభుత్వంలో విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చేందుకు కంకణం కట్టుకున్నామని స్పష్టం చేశారు.

జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల ప్రోగ్రాం కింద పాఠశాల మరమ్మత్తులు చేయడం, డిజిటల్ తరగతి గదులు, ఏఐ పాఠాలు, యంగ్ ఇండియా ప్రభుత్వ పాఠశాలలు వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు.

తల్లిదండ్రులతో సమానంగా గౌరవించబడే వృత్తి లో ఉన్న ఉపాధ్యాయులురాబోయే సమాజాన్ని తయారు చేసే బాధ్యతను ముందుకు తీసుకెళుతున్న మీ అందరికీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. మరింత గురుతర బాధ్యత అనే అంశాన్ని సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతి సందర్భంగా మనం జ్ఞాపకం చేసుకోవడమే ఉపాధ్యాయ దినోత్సవమని మంత్రి స్పష్టం చేశారు. గతంలో పేదలకు ఇవ్వడానికి భూములు ఆర్థికంగా సహకరించడానికి భూములు ఉండే ఇప్పుడు సమాజానికి ఇవ్వడానికి అభివృద్ధికి ఉపయోగపడేది ఒకేఒకటి విద్య మాత్రమే అని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన నామోషి కాదని విద్యార్థులందరినీ విశ్వాసం కల్పిస్తూ పుణాత్మకమైన విద్య అందించి ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడానికి మీరే వారదులని మంత్రి స్పష్టం చేశారు. అత్యున్నత ప్రతిభ కలిగి, ఉన్నత చదువులు చదివి ఎన్నో పరీక్షలు రాసి ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చారని

ఇండస్ట్రీ, ఐటి, మెడికల్ రంగంలోనైనా ప్రైవేట్ ఆధిపత్యం నడిచిన విద్య వ్యవస్థలో పూర్తిస్థాయిలో క్వాలిఫైడ్ ఉన్నప్పటికీ మిమ్మల్ని డామినేట్ చేసే విధంగా ప్రైవేట్ వ్యవస్థ వస్తుందని ఉపాధ్యాయులందరూ పునరాలోచన చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు, ఫ్రీ విద్యుత్, ఫ్రీ వాటర్, బుక్స్,ఉపాధ్యాయ నియామకాలు, ప్రమోషన్ల అన్ని రకాల మౌలిక వసతుల కల్పన కల్పిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే నామూషి కాదు ఇటీవల కార్పొరేట్ స్థాయికి దీటుగా విద్యార్థుల ఉత్తీర్ణత శాతం ఉండటం గర్వకారణమని అన్నారు.

ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష్ణ గారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

ఆయన స్ఫూర్తితో మీరు అవార్డులు తీసుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

నేను ముఖ్యమంత్రి సిఎస్, డిజిపి, ఇతర ఉన్నతాధికారులు అందరు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి వచ్చిన వాళ్ళమేనని అన్నారు.

పిల్లల మంచి విద్య అందిస్తే వారు దేశ సంపద సృష్టించడమంటే యువతకు మంచి మార్గదర్శకం అవుతుందని అన్నారు.

విద్యా బోధన మొత్తం డిజిటలైజేషన్ అవుతుందని పిల్లలకు అర్థమయ్యే విధంగా విద్యా బోధన మారాలని సూచించారు.

దేశానికి రాష్ట్రానికి విద్యార్థులు మార్గదర్శకులుగా మారాలి పాఠశాలలో సదుపాయాలు కల్పించే బాధ్యత ప్రభుత్వాన్ని మంత్రి స్పష్టం చేశారు.

అనంతరం జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి మాట్లాడుతూ. మొదటి గురువు తల్లిదండ్రులు, తరువాత ఉపాధ్యాయులేనని విద్యారంగంలో ప్రభుత్వం సమూల మార్పులు తేవటం జరిగిందని, మౌలిక వస్తువులు కల్పించడంతో పాటు నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ఉపాధ్యాయులకు ఏఐ పై శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించడం జరిగిందని హైదరాబాద్ జిల్లాను ఉత్తీర్ణత శాతంలో ముందు ఉంచాలని తెలుపుతూ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

జిల్లాలో ఎంపికైన 108 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ప్రశంస పత్రాలు, మెమెంటోస్ ఈ సందర్భంగా అందజేసి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి, డిప్యూటీ డిఇఓ వెంకటేశ్వర్లు, ఉత్తమ ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు తెచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిది

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి అధ్యక్షతన ఆదోని దగ్గర మెడికల్ కాలేజీని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్, కోడుమూరు ఇంచార్జ్ ఆదిమూలపు సతీష్, పార్టీ పార్లమెంటు రాష్ట్ర కార్యదర్శి కే జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్, మహిళ రాష్ట్ర కార్యదర్శి శశికళ, జిల్లా యువజన విభాగ అధ్యక్షులు ఎద్దుల శివారెడ్డి, పరిశీలించారువైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ గారి ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి అధ్యక్షతన ఎమ్మిగనూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదోని దగ్గర ఉన్న మెడికల్ కాలేజ్ దగ్గరకు సందర్శించడానికి బయలుదేరి వెళ్లారు.

ఎస్వీ మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు ఆంధ్ర రాష్ట్రానికి తెచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిది, ఇప్పటికే ఐదు మెడికల్ కాలేజీలు పూర్తిగా అయినవని మిగిలిన కాలేజీలు దాదాపు పూర్తిగా కావస్తున్నాయని ఆదోని మెడికల్ కాలేజ్ కు 400 కోట్లతో ఏర్పాటు చేశారని ఇప్పటికే 102 కోట్లు మెడికల్ కాలేజ్ కు ఖర్చుపెట్టారని, ఈ కాలేజీలు సంవత్సరానికి 150 సీట్లు ప్రకారం ఐదు సంవత్సరాలకి 750 మంది విద్యార్థులు ఇక్కడ చదవచ్చు అని,ఈ ఆదోని మెడికల్ కాలేజ్ పూర్తి ఏర్పాటయితే ఐదు నియోజకవర్గాల ప్రజలకు ఇక్కడ వైద్యం అందుతుందని ఉద్దేశంతో ఇక్కడ మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేశారని,అలాంటి కాలేజీని ఈ కూటమి ప్రభుత్వం పశు వులు దొడ్డిగా మార్చారని, ఇలాంటి కాలేజీలను ప్రైవేటీకరణ చేసి పేదల ప్రజలకు విద్య వైద్యం దూరం చేయాలనే దురుద్యోషంతో కూటమి ప్రభుత్వం చూస్తుందని, ఈ కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ జీవోను రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీలు కట్టించి విద్య వైద్యం పేదలకు అందించాలని లేకపోతే మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ప్రైవేటీకరణ రద్దుచేసి ప్రభుత్వము ద్వారా పేద విద్యార్థులకు విద్య వైద్యం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ మండల పట్టణ వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కౌన్సిలర్లు సర్పంచులు, వార్డ్ ఇన్చార్జిలు, ఎంపిటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల సరైన నిర్మాణ ప్రమాణాలను పాటించని ఎమ్మిగనూరు ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**ఇలాంటి పాఠశాలలకు పర్మిషన్లు ఇచ్చినటువంటి ఎంఈఓ ను సస్పెండ్ చేయాలి**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలు దోపిడిని అరికట్టాలని అదేవిధంగా పాఠశాలకు వత్తాసు పలుకుతున్న ఎమ్మిగనూరు ఎంఈఓ ను సస్పెండ్ చేయాలని ఈరోజు కర్నూల్ డీఈవో గారికి ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు ఉదయ్, శేఖర్,అఫ్రిద్, ఖాజా,రఘునాథ్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలు శ్రీరామ పాఠశాల, శారద విద్యానికేతన్,ముబారక్ పాఠశాల,నలంద విద్యాసంస్థలు,సరస్వతి విద్యానికేతన్, లిటిల్ ఫ్లవర్ ఈ పాఠశాలలే కాకుండా ఇంకా కొన్ని పాఠశాలలో 20, 30 సంవత్సరాల నుండి యాజమాన్యాలు నడుపుతున్న ఇప్పటికీ చాలా పాఠశాలలు సరైన మౌలిక వసతులు లేకపోవడం బాధాకరమని నిన్నటి రోజున కర్నూల్లో ఉన్నటువంటి కీర్తి పాఠశాలలో బిల్డింగ్ ఫిట్నెస్ లేక గోడకూలి ఒక విద్యార్థి మరణించడం మరియు పదిమంది విద్యార్థులకు తీవ్ర గాయాలు కావడం జరిగింది ఇవన్నీటికి అధికారులే వారి లంచాల కోసం కక్కుర్తి పడి సరైన పర్మిషన్లు లేకపోయినా ఉన్నట్టుగా అధికారులు సృష్టించి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఎమ్మిగనూరులో ఉన్నట్టుంటే ప్రైవేట్ పాఠశాలల ఇన్ని సంవత్సరాలు గడుస్తున్నా వాళ్లు ఎందుకు సరైన వసతులు ఏర్పాటు చేసుకోలేకపోతున్నారు పాఠశాల యాజమాన్యాల తప్ప లేదంటే వీటిని సమర్థించే ఎంఈఓ తప్పని వారు ప్రశ్నించారు అదేవిధంగా విద్యార్థులకు ఏమి జరిగినా పర్వాలేదు మాకు మాత్రం వేలకు లక్షలు డబ్బులు కావాలని పాఠశాలల యాజమాన్యాలు ఇంత దారుణానికి ఒడి కడుతున్నారని వారు బాధను వ్యక్తం చేశారు ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి ఈ ప్రతి ఒక్క పాఠశాలపై విచారణ జరిపి మౌలిక వసతులు లేనటువంటి పాఠశాలను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో విద్యార్థి సంఘాలుగా మరిన్ని ఉద్యమాలు చేస్తాము అని వారు హెచ్చరించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# జర్నలిస్టులను తిట్టిన బెదిరించిన 50,000 వేల జరిమానా

### మరియు ఐదేళ్లు కఠిన కారాగార శిక్ష అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**



దేశంలోని వర్కింగ్ జర్నలిస్టులు పాత్రికేయులను బెదిరించిన. తిట్టిన లేదా కొట్టిన. 50, వేల జరిమానా మరియు ఐదేళ్లు కఠిన కారాగార శిక్షకు వారు అర్హులవుతారని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఈ మేరకు గురువారం ఓ కేసు విచారణ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ తీర్పుతో పలువురు జర్నలిస్టులు. తమ వృత్తిపరంగా ఎలాంటి భయాందోళనకు గురికా కుండా నిర్భయంగా ప్రజలకు వాస్తవ సమాచారం అందించే అవకాశం ఉంటుందని పలు జర్నలిస్టు సంఘాల నేతలు. సీనియర్ జర్నలిస్టులు ఈతీర్పును ఆహ్వానించారు. అలాగే రాజకీయ నాయకుల నుండి ఒక్కింత రక్షణగా సుప్రీంకోర్టు వారి ఈతీర్పు. ఉంటుందని సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

## పెరియార్ రామస్వామి కు బీఎస్పీ ఘన నివాళులు

**నరసరావుపేట, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 16 :**




బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పెరియార్ రామస్వామి నాయకర్ 146వ జయంతి నీ బీఎస్పీనాయకులు మంగళవారం నరసరావుపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు మాట్లాడుతూ, ఈ దేశంలోని బ్రాహ్మణ వ్యవస్థ, అంటరానితనం అసమానతలు మూఢనమ్మకాలపై నిరంతరం పోరాటం చేసిన యోధుడు, ద్రవిడ ఉద్యమ నిర్మాత పెరియార్ రామస్వామి నాయకర్ కి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు వేల్పుల రాంబాబు, నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల మణికంఠ, మహిళా నాయకురాలు తంగిరాల దానమ్మ, పోలే పోగు నాగేశ్వరరావు, షేక్ ఖాజావలి, భాష, మందపాటి శ్రీనివాసరావు, ప్రేమానంద్, బీఎస్పీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓజోన్ భూమి యొక్క గొడుగు

**ఉదయం న్యూస్ చాగలమర్రి**








చాగలమర్రి మండలంలో అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాల నందు ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా ఓజోన్ పొర యొక్క ప్రాముఖ్యతను, దానిని సంరక్షించడానికి మనం పాటించవలసిన జాగ్రత్తలను, నినాదాల రూపంలో పాఠశాల విద్యార్థులు ప్ల కార్డులను ప్రదర్శించారు. కాలుష్యాన్ని సాధ్యమైనంత తగ్గించడానికి మన వంతు ప్రయత్నం చేయాలని, మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని, ప్రకృతి పచ్చదనంతో నిండి ఉండడం వల్ల ఓజోన్ వాయువు పొర దెబ్బ తినకుండా పర్యావరణ సమతుల్యతను కాపాడుతుందని, వృక్షాలు మానవ మనుగడకు పరోపాపకారాన్ని ఇచ్చే నేస్తాలని, చెట్లు ప్రకృతిలో పచ్చని దీపాల వంటివని, చెట్లు పెంచి ప్రకృతిని కాపాడుకుంటేనే మనుగడ సాధ్యమని లేకుంటే ప్రకృతి వికృత రూపం దాల్చి మానవ మనుగడను ప్రశ్నార్థకం చేస్తుందని కాబట్టి ప్రతి ఒక్కరూ ఒక చెట్టు నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు.

## భరోసా ఇచ్చిన ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి గారు...

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన భూమా కుటుంబ అభిమాని మాధం రాఖీ కుమార్ గత కొద్దిరోజుల క్రితం ఆరోగ్యంతో మృతి చెందగా ఆరోజు అందుబాటులో లేని కారణం గా ఈరోజు వాళ్ళ ఇంటికి వెళ్ళి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి గారు..అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ భూమా కుటుంబం టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చిన ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి గారు...

## ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి : మండల విద్యాధికారి



**బేతంచెర్ల, ఉదయం న్యూస్:**

చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఆధార్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు బేతంచర్ల మండల విద్యాధికారి సోమశేఖర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 23వ తేదీ నుండి 26 తేదీ వరకు బాల ఆధార్ కేంద్రాన్ని అన్ని వార్డ్ సెక్రటేరియట్ నందు నిర్వహించబడుతుందని దసరా సెలవులలో చిన్నారులకు ఆధార్లో సమస్యలు ఉంటే వీటి ద్వారా మార్పులు చేర్పులు చేసుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు ఈ విషయాన్ని తెలియజేయాలని ఈ సందర్భంగా ఆయన పత్రికా ముఖంగా తెలియజేశారు.

# వార్షిక తనిఖీల్లో భాగంగా సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్

### సిద్దిపేట ఏసిపి కార్యాలయాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను మరియు సీజ్ చేసిన వాహనాలను రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. సిబ్బంది యొక్క కిట్ ఆర్టికల్ ను పరిశీలించారు, మరియు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.

జిల్లాలో నూతనంగా మహిళా సిబ్బందితో బ్లూ కోల్ట్స్ డ్యూటీ జెండా ఊపి ప్రారంభించిన పోలీస్ కమిషనర్.

పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సస్పెక్ట్, కేడి, లతో మాట్లాడి వారి యొక్క ప్రవర్తన గురించి ఆరా తీశారు, వారి జీవన విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. మంచి ప్రవర్తనతో ఎలాంటి కేసులు లేకుండా క్రమశిక్షణతో ఉంటే విచారణ చేసి షీట్స్ తీసివేస్తామని తెలిపారు

పోలీస్ స్టేషన్ ఆవరణలో స్టేషన్ కు వచ్చే ప్రజల గురించి మరియు సిబ్బంది గురించి నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ క్యూరీ ఫైట్ ను ప్రారంభించారు. పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేయాలని సూచించారుగ్రామాలలో పట్టణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు.

పోలీస్ స్టేషన్ లో వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఇన్స్పెక్టర్ ఉపేందర్ కు సూచించారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలిగ్రామాలకు పట్టణంలో వార్డులకు కేటాయించిన వీపిఓలు గ్రామాలను తరచుగా సందర్శించి ప్రజలతో స్నేహపూర్వకమైన సంబంధాలు కొనసాగించాలని సూచించారు. ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలి. ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్ వాటిపై నిఘా పెంచాలని తెలిపారు. ఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సిడి ఫైల్స్, తనిఖీ చేశారు ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సిసిటిఎన్ఎస్ డాటా అప్డేట్ ఉన్నందున అధికారులను సిబ్బందిని అభినందించారు. పోలీస్ సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని ఏవైనా సమస్యలు ఉంటేనే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు

పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

విపిఓ, విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించిన గ్రామాలకు, వార్డ్స్ కేటాయించిన వార్డులకు తరచుగా సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని సూచించారు.

విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. డ్రగ్స్ దాని యొక్క ప్రభావం, సైబర్ నేరాలు తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారుఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసిపి రవీందర్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, రూరల్ సిఐ శ్రీను,ఎస్ఐలు ఆసిఫ్, శ్రీనివాస్, ఏఎస్ఐలు ముత్యం, యాస్మిన్ పాషా, రామయ్య, సీసీ నితిన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యానవన పంటల విస్తీర్ణాన్ని మరింత పెంచాలి.

**రాయచోటి, సెప్టెంబర్ 16:(ఉదయం ప్రతినిధి)**



అన్నమయ్య జిల్లాలో ఉద్యానవన పంటల విస్తీర్ణాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు మంగళవారంరాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాలో ఉద్యాన పంటల విస్తీర్ణం మరింత పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు ఈ క్రమంలో ఉద్యాన సాయికా అధికారులు వ్యవసాయ అధికారులు మార్కెటింగ్ శాఖ అధికారులు సంయుక్తంగా రైతులను చైతన్యపరచి అన్నమయ్య జిల్లాలో ఉద్యాన శాఖ పంటలు పెంచేందుకు కృషి చేయాలని కోరారు. అన్నమయ్య జిల్లాలో వ్యవసాయ ఆధారిత రైతుల ఎక్కువగా ఉన్నారని వర్షపాతం తక్కువగా ఉండటం వల్ల ఈ సంవత్సరం సాగు తక్కువగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అన్నమయ్య జిల్లాను ఉద్దేశించి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ఉద్యానవన పంటల విస్తీర్ణతను పెంచడానికి ప్రణాళికతో ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. సెప్టెంబర్ 16వ తారీఖున టాప్ గ్రేడ్ బొప్పాయి ఎగుమతి ధర కిలో 08 రూపాయలుగా నిర్ణయించబడిందని సెకండ్ గ్రేట్ బొప్పాయి ఎగుమతి ధర కిలో 07 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. ఎవరైనా ట్రేడర్లు తక్కువ ధరకు అమ్మితే వారిపై ఫిర్యాదు చేసేందుకు కంట్రోల్ రూమ్ను (9573990331, 9030315951) సంప్రదించవచ్చని రైతులకు సూచించారు. సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 15 వరకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడే జాతీయ పశు వ్యాధి నివారణ పథకంలో భాగంగా గాలికుంటు వ్యాధికి ఇంటి వద్దనే పశువులకు టీకాల పంపిణీ జరుగుతుందని దీనిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ పిలుపునిచ్చారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో రూపొందించిన జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంపై గోడ పత్రికను జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ. పశువులకు సకాలంలో టీకాలు వేయించడం ద్వారా ఎన్నో వ్యాధులను అరికట్టవచ్చని తద్వారా ఆర్థిక అభివృద్ధిని సాధించవచ్చు అన్నారు. అన్నమయ్య జిల్లాలో సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 15 వరకు గాలికుంటు వ్యాధికి ఇంటి వద్దనే పశువులకు టీకాలు పంపిణీ చేస్తున్నట్లుగా పేర్కొన్నారు. ఈ టీకాలను రైతులందరూ వినియోగించుకొని పశువులకు వచ్చే వ్యాధులు నియంత్రించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పిళ్ళై, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. రైతులను చైతన్యపరిచే పోస్టర్లను విడుదల చేస్తున్న కలెక్టర్ జాయింట్ కలెక్టర్

## చాగలమర్రి మండలంలోని ఎస్టీ ఆన్స్ స్కూల్ లో పదో తరగతి విద్యార్థి ఆలీ అక్బర్ ను కొట్టి గాయపరిచిన టీచర్ పై కస్పాండెంట్ పై కేసు నమోదు అరెస్టు చేయాలని

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



ఫోక్సో సుమోటో కేసును నమోదు చేయాలని విద్యార్థి యువజన సంఘాల డిమాండ్ చాగలమర్రి పట్టణంలోని మైదుకూర్ రోడ్డు నందు ఉన్న %ర. ాాఅఅవం% స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి అలీ అక్బర్ పై అదే స్కూల్ నందు టీచర్ గా ఉన్న కిషోరీ అనే సిస్టర్ గారు పిల్లవాడు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేదు అని విచక్షణ కోల్పోయి విచక్షణ రహితంగా కొట్టి గాయపరచడం జరిగింది విద్యార్థుల ముందర తప్పు చేస్తే విద్యార్థులను మందలించాల్సిన ఉపాధ్యాయులు వ్యక్తిగత విషయాలతో విద్యార్థులను విచక్షణ రహితంగా దాడి చేసి కొట్టడం కందుడు గాయాలు అయ్యే విధంగా కొట్టడం చాలా దారుణమైన సంఘటనని ఈ విషయాలను జిల్లా డిఇఓ జనార్ధన్ రెడ్డి దృష్టికి మండల ఎంఈఓ అనురాధ మేడం గారి దృష్టికి తీసుకువెళ్లిన వారిపై ఆ పాఠశాల యాజమాన్యం పై ఎటువంటి చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలం చెందారని ఆ పాఠశాల పై వెంటనే చర్యలు తీసుకోవాలని కులాలను ప్రేరేపిస్తూ కుల ప్రస్తావన చేస్తున్న పాఠశాలలను జిల్లా విద్య శాఖ అధికారులు పర్యవేక్షణ చేసి ఆ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని బాధిత విద్యార్థికి న్యాయం చేయాలని విద్యార్థి పదవ తరగతి పూర్తిస్థాయిలో

అదే పాఠశాలలో చదివే దానికి జిల్లా విద్యాశాఖ అధికారులు కృషి చేయాలని ఈ విషయంపై కడపలోని ఆర్జెడి కార్యాలయం ముందు రేపటి దినం ఆందోళన కార్యక్రమానికి అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని పిలుపునిస్తామని ఈ సందర్భంగా (టిఆర్ఎస్ఎఫ్) తెలుగు రాష్ట్ర విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇండ్ల జయరాజు, ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర కన్వీన ర్ (PSYF )ఓబులేష్ కత్తి విద్యార్థి నాయకుడు బయన్న తదితరులు పాల్గొన్ని ఓ ప్రకటనలో తెలియజేశారు

## ఉల్లి వేసిన రైతులు తక్షణమే పంట నమోదు చేసుకోవాలి

### చెన్నంపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం.

### మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు.




**తుగ్గలి:ఉదయం న్యూస్:** తుగ్గలి మండల వ్యాప్తంగా ఉల్లి సాగు చేసిన రైతులు తక్షణమే ఉల్లి పంటను నమోదు చేసుకోవాలని తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. మంగళవారం రోజున మండల పరిధిలోని గల చెన్నంపల్లి గ్రామం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రైతుల ఆధ్వర్యంలో వారు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ ఉల్లి పంటను సాగు చేసిన రైతులు 110 దాటిన తర్వాతనే ఉల్లిను కోయాలని,పది రోజుల గ్రేడింగ్ అనంతరం మార్కెట్ కు తరలిస్తే మంచి ధర పలుకుతుందని ఆయన రైతులకు తెలియజేశారు. ఉల్లిపంట వేసిన రైతులు తమ పరిధిలోని గల రైతు సేవ కేంద్రాల యందు ఆధార్,బ్యాంక్ అకౌంట్,1బి తదితర వివరాలను వ్యవసాయశాఖ అధికారులకు అందజేయాలని ఆయన తెలియజేశారు. పంట నమోదు చేసుకున్న ప్రతి ఒక్క రైతు సేవా కేంద్రాల యందు వేలిముద్రలు వేయాలని ఆయన తెలియజేశారు. అనంతరం చెన్నంపల్లి లో గల రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు లక్ష్మీనారాయణ,మల్లేష్, వీఆర్ఏ శివ,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# గోడౌన్లలో మగ్గుతున్న 25 వేల కోట్ల ఎర్రచందనం

## టెండర్లను తెలివిగా అడ్డుకుంటున్న స్మగ్లర్లు

## హనీ ట్రాప్ తో అధికారులకు వల

## ఇన్ ఫార్మర్ల పేరుతో అధికారులకు కుచ్చుటోపి

## ప్రభుత్వ నిర్లక్ష్యం... యధావిధిగా స్మగ్లింగ్....

బద్వేలు ఉదయం ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్లోని శేషాచలం అడవులలో మాత్రమే లభించే అరుదైన బంగారం లాంటి సంపద ఎర్రచందనం. ఈ ఎర్రచందనం స్మగ్లింగ్ అరికట్టడానికి గతంలో ఎన్నో చర్యలు తీసుకున్నప్పటికీ, స్మగ్లర్లను అడ్డుకునేందుకు వెళ్లిన అటవీ సిబ్బంది సైతం ప్రాణాలు పోగొట్టుకున్నప్పటికీ, రాజకీయ రాబందుల ముందు అధికారుల నిజాయితీ నీరుగారిపోయింది. గత వైసిపి ప్రభుత్వం లో అయితే ఏకంగా మంత్రి స్థాయిలోని పెద్దలే ఎర్రచందనాన్ని చక్కగా ఎల్లలు దాటించారు. ఆయన అనుచరులే ఉన్నతాధికారులకు రకరకాల పరిస్థితులను సృష్టించి, ఓ రకంగా దృష్టి మరల్చడానికి ఉన్నతాధికారులనే హనీ ట్రాప్ లో పెట్టేసారు. ఈ పరిస్థితి నుంచి బయటపడడానికి ఉన్నతాధికారులకే తల ప్రాణం తోకకు వచ్చింది. ప్రభుత్వం కూడా ఉన్నతాధికారుల నిజాయితీనే శంకించే విధంగా మాయలో పెట్టేసిన స్మగ్లర్లు తమంతట తాముగా తమ స్మగ్లింగ్ పనిని సాఫీగా జరిగేలా చేసుకున్నారు. ఇక చివరికి ఎంత నిజాయితీగా పనిచేసినా... ప్రభుత్వం వైపు నుండి సరైన సపోర్టు.. భద్రత లేని పరిస్థితుల్లో ఉన్నతాధికారులు స్థానికంగా ఉన్న పరిస్థితులకు అనుగుణంగా మారిపోయారు. స్మగ్లర్లను పట్టుకోవడానికి వాళ్లలోనే ఉన్న స్మగ్లర్లను ఇన్ ఫార్మర్లుగా మార్చుకొని బండి లాగించే పనిలో పడ్డారు. దీంతో స్మగ్లర్ల పని కూడా మరింత సులువుగా తయారయింది. అధికారుల దృష్టిలో తాము ఇన్ ఫార్మర్లము అని చెప్పుకుంటూ స్మగ్లర్ల వైపు నుండి తమకు కావలసిన సరుకుని ఎల్లలు దాటిస్తూ, 10 లారీలు బయటకు వెళితే ఒక లారీని ఉన్నతాధికారులకు పట్టిస్తూ, తెలివైన స్మగ్లింగ్ చేసే విధానాన్ని అనుసరిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రస్తుతం ప్రధానమైన ఎర్రచందనం స్మగ్లర్లు లో నలుగురు పేర్లు ప్రముఖంగా వినబడుతుంది.

వారి వద్ద అనుచరులుగా ఎక్కువగా వైసిపి తో అంట కాగుతున్న నేతలే ఎర్రచందనాన్ని ఎల్లలు దాటిస్తున్నారని అధికారుల వద్ద ఉన్న సమాచారం. 2019కి మునుపు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం కూడా ఎర్రచందనం స్మగ్లింగ్ అడ్డుకట్ట వేయడానికి ఎన్నో కఠినమైన చర్యలు తీసుకుంది. అటు తరువాత వైసిపి ప్రభుత్వం దీన్ని పూర్తిగా నీరుగార్చింది. మళ్లీ ఇప్పుడు పరిస్థితి యథా విధంగా కొనసాగుతోంది. ఓ రకంగా చెప్పాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రంలో పెద్దలకు కూడా సత్స సంబంధాలు పెంచుకొని స్మగ్లర్లు ఓరకంగా సమాంతర మాఫియాను నడుపుతున్నారు. అధికార వ్యవస్థ కూడా ఈ మాఫియా సామ్రాజ్యాన్ని చూసి ధైర్యంగా ముందడుగు వేయలేని పరిస్థితిలో ఉంది. ఇక అసలు విషయానికి వస్తే... రాష్ట్ర ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయలు ఆదాయం చేకూరే అవకాశం ఉన్న ఎర్రచందనం టెండర్ల ప్రక్రియను స్మగ్లర్లు తెలివిగా అడ్డుకుంటున్నారు. అసలు ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్లో ఎర్రచందనానికి డిమాండే లేదని తప్పుడు కథనాన్ని పరిస్థితులను సృష్టించి, టెండర్లు పెడితే ఎవరు పాల్గొనకుండా అంతర్గతంగా అందరినీ నిరోధించి, అసలు డిమాండ్ లేదని ప్రభుత్వం నమ్మేలాగా పరిస్థితిని సృష్టిస్తున్నారు. ఈ పరిస్థితిని అధిగమించాలంటే ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికతో ముందడుగు వేయాల్సి ఉంది. ఆంధ్ర ప్రదేశ్ లో వేల టన్నుల ఎర్రచందనం నిల్వలు ప్రభుత్వ గోడౌన్లలో మగ్గిపోతున్నాయి. అమ్మితే వేల కోట్ల సంపద అది. రాష్ట్రానికి ఆర్థికంగా ఊతాన్నిచ్చే బంగారు నిధి లాంటిది. ఆ ఎర్ర చందనం నిల్వలను కరిగించి మనీలా మార్చితే.... కేంద్రం చుట్టూనో, బ్యాంకుల చుట్టూనో తిరగాల్సిన పలిలేకుండానే రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పరుగులు పెట్టించొచ్చు. కానీ అది జరగట్లేదు. అందుకు కారణం రియల్ పుష్పాలేనట. పుష్ప సినిమాలో ఈ ఎర్రచందనం స్మగ్లర్ల గురించి ఒక కోణమే చూపించారు. రెండో కోణాన్ని ఈ కథనంలో తెలుసుకోవచ్చు. డైరెక్టర్ సుకుమార్ అయితే పుష్ప 3 చిత్రాన్ని నిర్మించుకోవచ్చు. శ్రీ మహా విష్ణువు కొలువైన శేషాచలం అడవుల్లో దాగిన బంగారు నిధి ఎర్రచందనం! ప్రపంచంలో ఎక్కడా లేని ఈ అరుదైన కలపకు అంతర్జాతీయ మార్కెట్‌లో క్రేజ్ అంతా ఇంతా కాదు. ఒక్క టన్ను రెడ్ శాండిల్ ధర 2నుండి 3 కోట్లుంటుంది! చైనా, జపాన్‌లలో ఈ ఎర్రచందనంలో లగ్జరీ ఫర్నిచర్, సంగీత వాయిద్యాలు, ఔషధాలు తయారవుతాయి. చైనాలో అయితే కొత్త జంటకు ఎర్ర చందనంతో తయారుచేసిన అత్యంత విలువైన వస్తువులు కానుకగా ఇవ్వడం సాంప్రదాయమైన ఆనవాయితీ. దానికోసం వాళ్లు మన ఎర్ర బంగారాన్ని ఎంతైనా సరే పెట్టి కొనడానికి ఎగబడతారు. కానీ, ఈ సంపద రాష్ట్ర ఖజానాకు చేరకుండా స్మగ్లర్లు దోచుకుంటున్నారు. 'పుష్ప' సిరీస్‌లో అల్లు అర్జున్ లాంటి క్యారెక్టర్‌లు ఎర్రచందనం స్మగ్లింగ్‌ను బాగా హైలైట్ చేశాయి. పుష్ప పుణ్యమా అని... అడవుల్లో చెట్లు నరకడం దగ్గర నుండి షిప్పుల్లో దేశం దాటించే దాకా ఆ సినిమా చూసిన అందరికీ ఒక క్లారిటీ అయితే వచ్చేసింది. అయితే రియల్ లైఫ్‌లో స్మగ్లర్లు ఆడే ఈ డ్రామా మరింత థ్రిల్లింగా ఉంటుంది. రియల్ పుష్పా రాజ్‌లు నడిపించే దందాలో ఎవ్వరికీ తెలియని మరో కోణం దాగిఉంది. పోలీసుల కళ్లుగప్పి స్మగ్లింగ్ చేయడమే కాదు... ఒకవేళ పోలీసులకు సరుకు పట్టుబడినా సరే.. మార్కెట్‌లో తమ ఆధిపత్యమే కొనసాగేలా చేయగల స్కిల్ ఈ రియల్ పుష్పాలది. అందుకు నిదర్శనమే కథనం.ప్రస్తుతం ఉన్న సమాచారం మేరకు తిరుపతి గోడౌన్లలో 950 టన్నుల ఎర్రచందనం నిల్వలున్నాయి. దీని విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో 20 నుండి 25 వేల కోట్లు!ఈ డబ్బుతో అమరావతి రాజధాని నిర్మాణం సాఫీగా సాగిపోతుంది. పోలవరం ప్రాజెక్టు పరుగులు పెడుతుంది. కానీ, ఈ నిల్వలు వేలం వేయాలంటే స్మగ్లర్లు అడ్డుపడుతున్నారు. టెండర్ పిలిచినా, గోడౌన్లలోని సరకు అమ్ముడుపోకుండా.. రాజకీయ ఒత్తిళ్లు, అవినీతి నీలి నీడలు అడ్డుకుంటున్నాయని సమాచారం. ఎందుకంటే స్మగ్లర్లు కేంద్రం నుంచి రాష్ట్రం వరకు కూడా తమ బలాన్ని విస్తరించారు. రెడ్ శాండిల్ టాస్క్ ఫోర్స్ ఎంత వేటాడి పట్టుకుంటున్నా, స్మగ్లింగ్ ఆగడం లేదు. శేషాచలంలో రోజూ ఎక్కడో ఒకచోట కొత్త స్మగ్లింగ్ కేసు బయటపడుతోంది. 'పుష్ప' సినిమాలో స్మగ్లర్లు పాల లారీలు, కూరగాయల ట్రక్కుల్లో రెడ్ శాండిల్‌ను తరలించే సీన్లు చూశాం. రియల్‌గానూ అంతకు మించిన టెక్నిక్స్ వాడుతున్నారు ఈ దొంగనా పుష్పాలు... అంబులెన్స్‌లు, రైస్ బ్యాగ్‌లు, కంటైనర్‌లలో దాచిపెట్టి రెడ్ శాండిల్‌ను విదేశాలకు చేరుస్తున్నారు. రోజుకో కొత్త ప్లాన్‌తో పోలీసులకు చుక్కలు చూపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నా, స్మగ్లర్లు ఒక అడుగు ముందే ఉంటున్నారు. ఈ స్మగ్లింగ్ గేమ్‌లో కింగ్ పింగ్స్ ఎవరు? పొలిటికల్‌గా వారికి మద్దతు ఎక్కడ నుండి వస్తోంది? వంటి ప్రశ్నలు రాష్ట్రాన్ని కుదిపేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రెడ్ శాండిల్ టాస్క్ ఫోర్స్ అధికారులు ఓ పరిష్కారం సూచిస్తున్నారు. అదేంటంటే... ఒక్కసారిగా 1000 టన్నుల ఎర్రచందనాన్ని గ్లోబల్ మార్కెట్‌లో వేలం వేయాలి! ప్రభుత్వాల నుండే నేరుగా ఎంత కావాలన్నా ఎర్రచందనం కొనుక్కునే మార్గాలుంటే.. ఇక స్మగ్లర్లపై ఆధారపడాల్సి అవసరం చైనా, జపాన్ దేశాల వారికి ఉండదు. ఇలా చేస్తే స్మగ్లర్ల మార్కెట్ కుప్పకూలుతుంది. ఒక్క టెండర్‌తో రాష్ట్ర ఖజానాకు వేల కోట్లు వచ్చి పడతాయి. కానీ, ఈ టెండర్లను ఎందుకు ముందుకు తీసుకెళ్లలేకపోతున్నారు? స్మగ్లర్ల లాబీ రాష్ట్రం నుంచి ఢిల్లీ వరకు వ్యాపించిందా? అన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయ్.ఇలా టన్నుల కొద్దీ ఎర్ర చందనం నిల్వలు గోడౌన్లలో మగ్గుతుంటే, స్మగ్లర్లు మాత్రం కోట్లు కొల్లగొడుతున్నారు. ఈ ఎర్రచందనం సంపదను రాష్ట్రం కాపాడుకోవాలంటే, స్మగ్లర్ల ఆటకట్టించాలి. సర్కార్ ధైర్యంగా తీసుకునే ఒకే ఒక్క నిర్ణయం... గ్లోబల్ టెండర్...రాష్ట్ర భవిష్యత్తును మార్చేయగలదు. లేదంటే, గోడౌన్లలో దాచి ఉంచిన వేల కోట్ల ఎర్రచందనం సంపద స్మగ్లర్ల చేతిలోనే ఆవిరయ్యే ప్రమాదముంది.

# కడప నూతన ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన నచికేత్ విశ్వనాథ్



బద్వేలు ఉదయం ప్రతి నిధి

స్వాగతం పలికిన జిల్లా పోలీసు అధికారులు.. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన ఎస్పీ..నూతన ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన నచికేత్ విశ్వనాథ్ వేద మంత్రాలతో ఆశీర్వాదం అందించిన జిల్లా అర్చక పురోహిత సమాఖ్య అధ్యక్షుడు విజయ్ బట్టర్...

# శివపురం పెద్ద వాగు పై వంతెనకు నిధులు మంజూరు చేయాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్



ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

కొత్తపల్లి: శివపురం లింగాపురం గ్రామాల మధ్య ఉన్న పెద్దవాగు ప్రతి సంవత్సరం ఉధృతంగా ప్రవహించి 13 గ్రామాల ప్రజలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని ఈ వాగు పై హై లెవెల్ వంతెన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి యేసు రత్నం డిమాండ్ చేశారు మంగళవారం నాడు పెద్ద వాగు ఉధృతికి దెబ్బతిన్న లో లెవెల్ వంతెనను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలం పెద్దవాగు ఉదృతంగా ప్రవహించి గిరిజన గూడెలతో కలిపి 13 గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది ఈ వాగు దాటే క్రమంలో వాగుఉదృతకి కొట్టుకుపోయి గతంలో ఇద్దరు మరణించారు స్కూలు పిల్లలు బడి మానేయాల్సి వస్తుంది ఈ గ్రామాలకు వచ్చే ఉపాధ్యాయులు సచివాలయ ఉద్యోగులు విధులకు వెళ్లలేని పరిస్థితి ఏ పడుతుంది అనారోగ్యాల పాలైతే ఆసుపత్రులకు వెళ్లే పరిస్థితి కూడా ఉండదు ఈ గ్రామాల ప్రజలు ప్రతి సంవత్సరం ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు ఈ వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని గత 20 సంవత్సరాలుగా సిపిఎం పార్టీ ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఆందోళనలు చేసి వినతి పత్రాలు ఇస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు గతంలో ఈ వాగును

అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేలు చూసి పోవడం తప్ప చేసిందేమీ లేదని ఆరోపించారు ఆర్ అండ్ బి అధికారులు 3.5 కోట్లతో అంచనాలు తయారు చేసి పంపమన్నారు తప్ప ఆచరణలో మాత్రం ప్రభుత్వం నిధులు మంజూరు చేయక ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న విధంగా హై లెవెల్ వంతెన నిర్మాణం ఉన్నదని విమర్శించారు ప్రజా ప్రతినిధులకు ఈ మండల ప్రజల ఓట్లపై ఉన్న ప్రేమ వారి సమస్యలను పరిష్కరించడంలో లేదని ఆరోపించారు ఈ బ్రిడ్జి నిర్మాణం కొరకు జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి 13 గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేసేందుకు చర్యలు చేపట్టాలని లేకపోతే సిపిఎం పార్టీ బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే వరకు పోరాటాన్ని కొనసాగిస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎన్ స్వాములు నాయకులు ఎస్ సంజీవ రాయుడు ఎన్ దాసు జి దాసు తదితరులు పాల్గొన్నారు

# జగదేవ్ పూర్ మండలంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పర్యటనలు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. ఓ పి రిజిస్టర్ వెరిఫై చేస్తూ ఉదయం 11.15 వరకు 2 మాత్రమే ఓ పి చూశారని మెడికల్ ఆఫీసర్ సత్య ప్రకాష్ నీ అడగ్గా మెడిసిన్ స్టోర్ లో మందుల పంపిణీకి వెళ్లివచ్చానని కలెక్టర్ కి తెలిపారు. ఒళ్ళు నొప్పులు, మాములు జ్వరం తో ఆసుపత్రికి వచ్చిన వృద్ధురాలితో మాట్లాడుతూ. ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని డాక్టర్ లు చెప్పిన విషయాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఓ పి కౌంట్, ఫార్మా కౌంట్, మెడికల్ ఆఫీసర్ కౌంట్ తప్పనిసరిగా మ్యాచ్ కావాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. అనంతరం బీపీ మరియు షుగర్ పరీక్షలు చేయగా రెండు కూడా సాధారణంగా ఉందని డాక్టర్ కలెక్టర్ కి తెలిపారు. ఆసుపత్రి లోపల మెయింటైన్ మరియు శుభ్రంగా ఉందని సిబ్బందిని అభినందించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేయించాలని ఏంపిడిఓ ను ఆదేశించారు.

మండలంలో తహసిల్దార్ కార్యాలయం జిల్లా కలెక్టర్ భూ భారతి పెండింగ్ అప్లికేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూ హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం అమలులో ప్రజల నుంచి భూ సమస్యల పై వచ్చిన దరఖాస్తులను భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని తహసీల్దార్ ను తెలిపారు.

మండలంలోని దౌలాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతి నీ జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గ్రామంలో 24 శాంక్షన్ కాగా 22 గ్రౌండింగ్ అయ్యాయని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. ఇరబోయిన లావణ్య ఇంటిని పరిశీలిస్తూ బేస్మెంట్ పేమెంట్ వచ్చాయని లబ్ధిదారులు తెలిపారు. ఇంటి నిర్మాణం బాగుందని మిగతా పనులు పూర్తి చెయ్యాలని ఆయా స్థాయిలో అమౌంట్ మీకు తప్పకుండా అకౌంట్ లో జమ అవుతుందని లబ్ధిదారులకు తెలిపారు. మండలంలో సైతం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలో వేగం పెంచాలని ఏంపిడిఓ ను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, జగదేవపూర్ తహసీల్దార్ నిర్మల, ఎంపిడిఓ రామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కోహెడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో రోజుల తరబడి వాన నీరు నిలిచి దోమల సంతతి పెరిగి విద్యార్థులకు విష జరాలు సోకే ప్రమాదం ఉన్న ది పడకేసిన పారిశుధ్యం

కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్



కోహెడ గ్రామపంచాయతీ ఈ విషయం లో పూర్తి విఫలం:పాఠశాల యాజమాన్యం కూడా ఈ విషయంలో నిర్లక్ష్య ధోరణి లో ఉన్నట్లుగా సుస్పష్టంగా విషదమవు అవుతుంది.ప్రాథమిక పాఠశాల ఆవరణ లో పదుల సంఖ్యలో వీధి కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. శాశ్వత పారిశుధ్య పనులు చేపట్టకపోతే, పసిపిల్లలు అనారోగ్యాల పాలు కావడం యదార్థం.

# గందరగోళంలో పొగాకు రైతులు.?

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు

ఒంగోలు, ఉదయం న్యూస్

ఏయే పంటలు వేయాలో ఎంత ధర ఇస్తారో ప్రకటించని ప్రభుత్వం. ఈ ఏడాది బర్లీ పొగాకు సాగుపై ప్రభుత్వం నిషేధం విధించింది. వర్జీనియా పొగాకు సాగు లక్ష్యాన్ని కుదించింది. అయితే, వీటికి ప్రత్యామ్నాయంగా ఏ పంటలను సాగు చేయాలో, వాటికి ఎంత ధర కల్పిస్తారో, ఏ మేరకు కొంటుందో ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. దీంతో, పొగాకు రైతులు అయోమయంలో పడ్డారు. గత సీజన్లో పండించిన పొగాకు కొనుగోళ్లు నేటికీ కొనసాగుతున్నాయి. మార్చిలో వర్జీనియా పొగాకు వేలం మొదలైంది. ఇప్పటివరకూ 96 మిలియన్లు కొనుగోలు జరగ్గా, ఇంకా 62 మిలియన్లు రైతుల వద్దే ఉంది. సగటు ధర రూ.236. వ్యాపారులు సిండికేటై తక్కువ ధరకే నాణ్యమైన పొగాకు 80 శాతంపైగా కొనేశారు. తక్కువ ధరకు బ్రైట్ గ్రేడును ఈపాటికే రూ.220కు ఎక్కువ శాతం కొనుగోలు చేశారు. ఇప్పుడు ఎక్కువ శాతం లోగ్రేడు వస్తోంది. రైతుల వద్ద బ్రైట్ గ్రేడ్ పది శాతం ఉంది. ఇప్పుడు గరిష్ట ధర రూ.300 దాటింది. కొనుగోళ్లు పూర్తయ్యాక ధర పెంచినా ఉపయోగం లేదని రైతులు వాపోతున్నారు. లోగ్రేడ్ 40 శాతం వరకూ ఉంది. దీనిని కిలోను రూ.120 చొప్పున మాత్రమే కొంటున్నారు. లోగ్రేడుకు రూ.200 ధర ఇస్తే తప్ప గిట్టుబాటు కాదని రైతులు అంటున్నారు. ప్రస్తుతం మార్కెట్ సంక్షోభానికి పరిష్కారం చూపకుండానే మళ్లీ ఈ ఏడాది పొగాకు పంట లక్ష్యం ఖరారైంది. పొగాకు బోర్డు గతేడాది 167 మిలియన్ కిలోల వర్జీనియా పొగాకు సాగుకు అనుమతి ఇచ్చింది. ఈ ఏడాది 142 మిలియన్ కిలోలకే పరిమితం చేసింది. సాగు లక్ష్యాన్ని గతం కన్నా తగ్గించి బ్యారన్‌కు 35 క్వింటాళ్లను అనుమతించింది. ప్రత్యామ్నాయ పంటలు పండించాలని సూచించిన ప్రభుత్వం మార్కెట్ సమస్యలు రాకుండా చూస్తుందా, ఇతర సమస్యలు పరిష్కరిస్తుందా, అనే ప్రశ్నలకు నేటికీ స్పష్టత లేదు. దీంతో, పొగాకు తగ్గించిన చోట, బర్లీ పూర్తిగా ఆపేసిన ప్రాంతాల్లో ఏ పంటలు వేసుకోవాలో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో పొగాకు బదులు



శనగ వేయగా దానికీ ధర రాలేదు. మిర్చి వేయగా, దీని పరిస్థితి అదే విధంగా ఉంది. మొక్కజొన్న వేసినా దానికీ ధర తగ్గింది.

దిక్కుతోచని స్థితిలో బర్లీ పొగాకు రైతులు:
బాపట్ల జిల్లాలో బర్లీ పొగాకు ఎక్కువగా ఉంది. ప్రకాశంలో కొద్దిగా ఉంది. ఈ ఏడాది 80 మిలియన్ కిలోల వరకూ బర్లీ పొగాకు పండినట్లు అంచనా. వ్యాపారులు కొనలేదు. రైతులు, ప్రతిపక్షాల ఆందోళన మేరకు ప్రభుత్వం మార్క్ఫెడ్‌ను రంగంలోకి దించింది.

కొనుగోళ్లు ప్రారంభించిన మార్క్‌ఫెడ్ వ్యాపారులవైపే చూస్తోంది. కొనుగోళ్లలో వేగం లేదు. రైతులకు దశల వారీగా డబ్బులు ఇస్తున్నారు. ఇప్పటి వరకూ 20 మిలియన్లు కొనుగోలు చేసినట్లు అంచనా. ఇంకా 50 మిలియన్లుకుపైగా ఉంది. కొంత వ్యాపారులు కొంటున్నారు. బర్లీ పొగాకును ఇళ్ల వద్ద, ఆరుబయట రైతులు ఉంచారు. వర్షాలతో వీరు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఈ ఏడాది బర్లీ పొగాకు సాగుపై నిషేధం విధించింది.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

# ముఖ్య మంత్రి చేతులచే దివ్యదృష్టి ఆవిష్కరణ

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్




కరీంనగర్ జిల్లా ప్రభుత్వ అంధుల పాఠశాల విద్యార్థులు పాడిన దివ్య దృష్టి వీడియో ఆల్బమ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని తమ నివాసంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ. ఈ పిల్లలు దివ్య దృష్టి గల సుదీర్ఘమైన సంస్కృత సమాసాలతో ఉన్న స్తోత్రాలను కూడా అలవోకగా పడడం అభినందనీయమని భాష సరిగా ఉచ్చరించలేని ఈ కాలంలో ఇంత స్పష్టంగా రాగయుక్తంగా స్తోత్రాలను ఆలపించడం ఆనందాన్నిచ్చిందని అన్నారు. ఎంతో కృషి అభ్యాసం ఉంటే తప్ప ఇది సాధించలేరని, చిన్నారులు వృద్ధిలోకి రావాలని ఆశీర్వదించారు.

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. విద్యారంగంలో చిన్నారులను ప్రోత్సహించడం ఆదర్శనీయమని అన్నారు. వీడియో ఆల్బమ్ కు దర్శకత్వం వహించిన నంది శ్రీనివాస్, సంగీతాన్ని అందించిన కె. బి. శర్మ, సంగీత ఉపాధ్యాయురాలు సరళ, వీడియోగ్రఫీ చేసిన లక్ష్మీ గౌతమ్ లను అభినందించారు.

కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షులు అన్నం రవిచంద్ర సమన్వయంతో సాగిన ఈ కార్యక్రమంలో చిన్నారి గాయకులు సింధుశ్రీ, శ్రావణి, తిరుమల, అఖిల, నిత్యశ్రీ, జాహ్నవి, కల్పన, ప్రణయ్, సాయిరామ్, మణిదీప్, అక్షయ్, వరుణ్ తేజ్, మణి రతన్, లోహిత్ లతో పాటు ప్రభుత్వ బదిరుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ స్వయంగా బస్సు ఏర్పాటుచేసి పిల్లలను కరీంనగర్ నుండి హైదరాబాద్ రప్పించి ముఖ్యమంత్రి చే వీడియో ఆల్బమ్ ఆవిష్కరణ చేయించారు.

ఈ కార్యక్రమ అనంతరం కలెక్టర్ పమేలా సత్పతి పిల్లలతో కలిసి సచివాలయం సందర్శించారు.



## ఈ ఒక్క మొక్క ఉంటే చాలు.. ఎరువులు ఉచితమే..

తెలంగాణ: రైతులు ఎరువుల కోసం ఎంత ఇబ్బందులు పడుతున్నారో మనందరికీ తెలిసిందే. యూరియా, డిఏపీ లాంటి రసాయన ఎరువులు సమయానికి అందకపోతే పంటలు నష్టపోతాయి. కానీ రైతుల బాధలు తగ్గించే ఒక చిన్న మొక్క ఉందని చెబితే నమ్మగలరా..? అదే అజొల్లా. ఈ మొక్క సాధారణంగా నాచులా కనిపిస్తుంది. కానీ దీని ఉపయోగాలు రైతులకు అమూల్యం. నీటిలో తేలుతూ పెరిగే ఈ పచ్చటి మొక్క గాలిలోని నత్రజనిని తనలో దాచుకుని నేలకి సహజ ఎరువులా అందిస్తుంది. రసాయన ఎరువులు కొనడానికి ఖర్చు పెట్టాల్సిన అవసరం లేకుండా.. పొలాల్లోనే ఉచితంగా అవసరమైన పోషకాలు లభిస్తాయి. అందుకే అజొల్లాను రైతులు 'పచ్చ బంగారం' అంటారు.

ఒక ఎకరంలో వరి పంట వేసే రైతు కేవలం ఒక కిలో అజొల్లా విత్తనాలు చల్లితే వారం రోజుల్లోనే ఆ పొలం అంతా ఆకుపచ్చగా మారిపోతుంది. ఆ తరువాత ప్రతిరోజూ టన్నుల కొద్దీ ఎరువుల్లాంటి పోషకాలు నేలకు అందుతాయి. ఒక ఏడాదిలో దాదాపు 450 కేజీల నత్రజని ఉచితంగా అందినట్టే. అంటే అదనంగా ఎరువులు కొనాల్సిన పనిలేదన్నమాట. అంతేకాదు.. అజొల్లా వల్ల కలుపు మొక్కలు పెరగవు, దోమలు దరిచేరవు. రైతు ఖర్చు తగ్గి, దిగుబడి సుమారు 20 శాతం పెరుగుతుంది.

పంటలకే కాదు.. పశువులకి కూడా అజొల్లా చాలా మేలు చేస్తుందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. ఆవులు, గేదెలు, కోళ్లు, చేపలు, మేకలు దీన్ని ఇష్టంగా తింటాయి. వీటిలో ప్రొటీన్లు, అమైనో ఆమ్లాలు పుష్కలంగా ఉండటంతో పశువుల పెరుగుదల వేగంగా జరుగుతుంది. దాణా ఖర్చు దాదాపు 60 శాతం తగ్గుతుంది. ఒక కిలో బయట దాణా ధర 80 రూపాయలు అయితే.. అజొల్లా పెంచడానికి రూపాయి లోపే సరిపోతుంది.

దీనిని ఇంటి పెరట్లో, డాబాపై, చిన్న కుంటల్లో లేదా కుండీల్లో కూడా పెంచుకోవచ్చు. అందుకే కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి, విజయనగరం జిల్లాల్లో దీన్ని రైతులు పెద్దఎత్తున ఉపయోగిస్తున్నారు. తెలంగాణలో కూడా కామారెడ్డి, చిత్తూరు ప్రాంతాల్లో కొంతమంది రైతులు దీనిని దాణా, ఎరువు కోసం వాడుతున్నారు. ఇక స్టార్టప్ కంపెనీలు దీన్ని రెడీమేడ్ ఎరువులా అమ్ముతున్నాయి. మరికొన్ని దీన్ని జీవ ఇంధనంగా మార్చి పరిశ్రమలకు అందిస్తున్నాయి. ప్రభుత్వాలు కూడా రైతులను ప్రోత్సహిస్తూ అజొల్లా సాగుకు విత్తనాలు, ప్లాస్టిక్ షీట్ల కొనుగోళ్లపై సబ్సిడీలు ఇస్తున్నాయి. చిన్న మొక్క అయినా.. రైతుల ఖర్చు తగ్గించి, పంటలకు ఎరువుల్లా మారి, పశువులకు పోషకాహారంగా ఉపయోగ పడుతున్న అజొల్లా నిజంగా ఒక అద్భుతమే.

## ఉత్పత్తిలో ముందంజ, వినియోగంలో వెనుకడుగు



తెలంగాణ: చేపల వినియోగం జాతీయ సగటు కంటే తక్కువగా ఉంది. రాష్ట్రంలో ఉత్పత్తి అధికంగా ఉన్నప్పటికీ చేపల్లో ఉన్న పోషక విలువలపై అవగాహన లేక ప్రజలు వాటిని తినేందుకు వెనుకడుగు వేస్తున్నారు. సగటు తలసరి వినియోగం 8.37 కిలోలు మాత్రమే ఉండగా.. ఇతర రాష్ట్రాలు అధిక వినియోగంతో ముందున్నాయి. చేపల వినియోగం పెంచడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

దేశంలో 72.1 శాతం మంది ప్రజలు చేపలను ఆహారంగా తీసుకుంటుండగా.. తెలంగాణలో కేవలం 58 శాతం మంది మాత్రమే వాటిని తింటున్నారు.

తెలంగాణలో సగటు తలసరి చేపల వినియోగం ఏడాదికి 8.37 కిలోలు. ఇది దేశ సగటు అయిన 13.1 కిలోల కంటే చాలా తక్కువ. దేశంలో చేపల వినియోగంలో తెలంగాణ 14వ స్థానంలో ఉంది. తెలంగాణ ఏటా 4,77,283 టన్నుల చేపలను ఉత్పత్తి చేస్తూ దేశంలో 9వ స్థానంలో నిలిచింది. ఉత్పత్తిలో ముందున్నా.. వినియోగంలో మాత్రం వెనుకబడటం గమనార్హం. దేశంలో చేపల వినియోగం గణనీయంగా పెరుగుతోంది. 2020లో సగటు తలసరి వినియోగం 8.9 కిలోలు ఉండగా.. ఇప్పుడు అది 13.1 కిలోలకు చేరింది. 2030 నాటికి 19.8 కిలోలకు, 2048 నాటికి 41 కిలోలకు పెరుగుతుందని అంచనా.

అత్యధిక వినియోగం త్రిపుర (27.62 కిలోలు), కర్ణాటక (20.72 కిలోలు), కేరళ (20.65 కిలోలు) మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. అత్యల్ప వినియోగం రాజస్థాన్ (0.8 కిలోలు), పంజాబ్, హర్యానా (0.3 కిలోలు) చివరి స్థానాల్లో ఉన్నాయి. కేరళ (53.5%) గోవా (36.2%) రాష్ట్రాల ప్రజలు రోజూ చేపలు తింటున్నారు.

చేపల శుభ్రత విషయంలో ప్రజల్లో ఉన్న అపోహల కారణంగా విందులు, ఇతర సందర్భాల్లో వాటిని తక్కువగా ఉపయోగిస్తున్నారు. తెలంగాణతో పాటు తక్కువ వినియోగం ఉన్న రాష్ట్రాల్లో ప్రజలకు చేపల పోషక విలువలపై అవగాహన కల్పించాలని జాతీయ మత్స్యశాఖ సూచించింది. చేపల వాడకం పెంచడం ద్వారా ప్రజల ఆరోగ్యానికి మేలు చేకూరుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

# హైదరాబాద్ వాసులకు దసరా కానుక..

### ప్రారంభించనున్న సీఎం రేవంత్

హైదరాబాద్: నగరంలో నివాసం ఉంటున్న వారికి రేవంత్ సర్కార్ దసరా కానుక ఇచ్చేందుకు రెడీ అవుతోంది. నగర వాసులు చాలా రోజులుగా ఎదురు చూస్తోన్న రూ.5కే టిఫిన్ అందించే ఇందిరమ్మ క్యాంటీన్లను దసరా పండుగ సందర్భంగా ప్రారంభించనున్నారు. ఇప్పటికే నగరంలో పలు ప్రాంతాల్లో ఇందిరమ్మ క్యాంటీన్లను ఏర్పాటు చేశారు. సెప్టెంబర్ నెలాఖరు లేదా దసరా పండుగ నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీటిని ప్రారంభిచనున్నట్లు అధికారులు తెలిపారు.

పేదలు, సామాన్యుల ఆకలి తీర్చడం కోసం ఇందిరమ్మ క్యాంటీన్లు తీసుకువచ్చేందుకు రెడీ అయిన సంగతి తెలిసిందే. వీటిల్లో రూ.5కే టిఫిన్ అందించనున్నారు. ఈ క్యాంటీన్లు రోజువారి కూలీలు, నిరుద్యోగులు, విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉండనున్నాయి. ఈ పథకం ప్రారంభం కోసం నగర వాసులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. వాస్తవానికి ఆగస్టు 15 నాడే వీటిని ప్రారంభిస్తారని భావించారు. కానీ అప్పుడు సాధ్యం కాలేదు. ఈక్రమంలో దసరా పండుగ సందర్భంగా సెప్టెంబర్



నెలాఖరు నాటికి ఇందిరమ్మ క్యాంటీన్లను ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీటిని ప్రారంభించనున్నారు. ఇప్పటికే నగరంలో ఉన్న జీహెచ్ఎంసీ స్టాళ్లలో మధ్యాహ్నం రూ.5కే భోజనం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఇకపై వీటిల్లో వారంలో ఆరు రోజులు.. ప్రతి రోజు ఉదయం టిఫిన్లు కూడా అందించనున్నారు. ఇక నగరంలో 139 స్టాల్స్ ఉండగా.. వీటి సంఖ్యను ఇప్పుడు 150కి పెంచారు. ప్రస్తుతం నగరం మొత్తం మీద 60 ప్రాంతాల్లో స్టాల్స్ అందుబాటులో ఉన్నాయి. గతంలో ఉన్న స్టాల్స్‌తో పోల్చితే.. కొత్తవి మూడింతల వెడల్పుతో చాలా విశాలంగా ఉన్నాయి. వీటి కోసం ప్రభుత్వం రూ.11.43 కోట్లు ఖర్చు చేసింది. ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను పాటిస్తూనే.. పేదలకు రూ.5కే నాణ్యమైన, రుచికరమైన టిఫిన్ అందిస్తామని అధకారులు తెలిపారు. ఇందిరమ్మ క్యాంటీన్ల ద్వారా రోజూ 25వేల మందికి టిఫిన్ అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం నుంచి శనివారం వరకు ఆరు రోజులకు ఆరు రకాల టిఫిన్స్ మెనూ సిద్ధం చేసింది బల్దియా. ఇడ్లీ, పొంగల్, పూరి, ఉప్మా వంటి అల్పాహారాలతో పాటుగా మిల్లెట్ టిఫిన్స్ కూడా అందించనున్నారు.



ప్రస్తుతం నగరంలో జీహెచ్ఎంసీ తరఫున నగరవాసులకు మధ్యాహ్నం రూ.5కే భోజనం అందిస్తున్న సంగతి తెలిసిందే. హరే రామ హరే కృష్ణ మూవ్ మెంట్ సహకారంతో బల్దియా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా.. ఐదు రూపాయల టిఫిన్ కార్యక్రమం బాధ్యతలను కూడా దీనికి అప్పగిస్తూ బల్దియా హరే రామా హరే కృష్ణ మూవ్ మెంట్‌తో ఒప్పందం చేసుకుంది. ఇందిరమ్మ క్యాంటీన్లు త్వరగా అందుబాటులోకి వస్తే బాగుంటుందని చాలా మంది అభిప్రాయపడుతున్నారు.

## ఓఆర్ఆర్‌పై కారు బోల్తా.. ఇన్ఫోసిస్ ఉద్యోగిని మృతి



తెలంగాణ: ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన ఈ ప్రమాదంలో సౌమ్యారెడ్డి అనే యువతి చనిపోయింది. ఆమె ఇన్ఫోసిస్‌లో ఉద్యోగం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో సౌమ్యారెడ్డి స్పాట్‌లోనే చనిపోగా.. మరో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరంతా ఇన్ఫోసిస్ ఉద్యోగులే. వీరందరూ సరళమైసమ్మ దేవాలయానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గాయపడ్డ వారికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

తెలుగు రాష్ట్రాల్లోనే కాక.. దేశ వ్యాప్తంగా ప్రతి రోజుల వందల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. చాలా వరకు మద్యం మత్తు, నిద్రమత్తు, అతివేగం వంటి కారణాల వల్లే యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. ఇక హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదాలు నిత్య కృత్యమయ్యాయి. ప్రతి రోజు ఏదో ఒక చోట రహదారులు రక్తమోడుతూనే ఉన్నాయి. ఇక తాజాగా నేడు అనగా సోమవారం నాడు ఔటర్ రింగ్ రోడ్డు మీద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ యాక్సిడెంట్‌లో ఇన్ఫోసిస్ ఉద్యోగిని ఒకరు స్పాట్‌లోనే చనిపోయారు.

పెద్ద అంబర్‌పేట్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఆదివారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బొంగుళూరు గేట్ నుంచి పోచారం వైపుగా వెళ్తున్న ఓ ఇన్నోవా కారు ఒకటి అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇన్ఫోసిస్ ఉద్యోగిని అయిన సౌమ్యా రెడ్డి అనే యువతి అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులు, అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ప్రమాదంలో గాయపడిన వారిని శ్రుతి, ఝాన్సీ, వీరేంద్ర, ప్రనీష్, కిశోర్, అరవింద్, సాగర్‌లుగా గుర్తించారు. వీరంతా కూడా ఇన్ఫోసిస్ ఉద్యోగులే. ప్రమాదంలో చనిపోయిన సౌమ్యారెడ్డితో పాటు వీరంతా కలిసి సరళమైసమ్మ దేవాలయానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. అనంతరం ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియలేదు. అయితే అతి వేగం, డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వల్ల ఈ ప్రమాదం చోటు చేసుకుని ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రమాదానికి గురైన కారు నంబర్ TS07 FQ 3399గా గుర్తించారు. బాధిత కుటుంబాలకు ప్రమాదం గురించి సమాచారం అందించారు. గాయపడ్డ వారికి వైద్య చికిత్స అందిస్తున్నారు. అలానే ఈ ప్రమాదంలో చనిపోయిన సౌమ్యారెడ్డి స్వస్థలం.. సంగారెడ్డి జిల్లా, జిన్నారం మండలం వావిలాలగా గుర్తించారు.

రోడ్డు ప్రమాదాలు అనగానే ప్రతి ఒక్కరు నిర్లక్ష్యం, అతివేగం, మద్యం మత్తే కారణం అనుకుంటారు. అయితే అన్ని సందర్భాల్లో ఇవే కారణాలు ఉండవు. కొన్ని సార్లు మనం ఎంత జాగ్రత్తగా.. అన్ని నియమాలు పాటిస్తూ.. నెమ్మదిగా వెళ్తున్నా సరే.. ఎదుటి వారి నిర్లక్ష్యం వల్ల కూడా ప్రమాదాల బారిన పడాల్సి వస్తుంది. మరీ ముఖ్యంగా ఓఆర్ఆర్ వంటి హైవేల మీద ప్రయాణం చేసేటప్పుడు ప్రతి ఒక్కరు స్పీడ్ లిమిట్‌ని పాటించాలి. అతి వేగంతో వాహనాలు నడిపితే మనతో పాటు.. ఇతరులకు కూడా ఇబ్బందే. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుంటే చాలా వరకు ప్రమాదాలను అరికట్టవచ్చు.

## అనధికార లేఔట్లను క్రమ బద్దీకరించుకోండి- నగర పంచాయతీ కమిషనర్

బేతంచర్ల, ఉదయం న్యూస్:



బేతంచర్ల పట్టణంలో ఫ్లాట్ల స్థలాల కొరకు ప్రభుత్వ అనుమతి పొందని వారికోసం ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకం- 2020 ను తేదీ. 31-12-2020 నాటికి దరఖాస్తు చేసుకోలేని ప్లాట్ల యజమానుల కోసం సమయాన్ని పొడిగించిందని బేతంచర్ల నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్ మంగళవారం నాడు బేతంచర్ల నగర పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేఅవుట్లు మరియు ఫ్లాట్ల క్రమబద్ధీకరణ పథకం 2020 ను జీవో యం.ఎస్. నం.134, ద్వారా 24-10-2025 వరకు ప్రభుత్వం మరొకసారి అవకాశం కల్పించిందని దీనిని సద్వినియోగ పరుచుకోవాలని ఆయన సందర్భంగా తెలియజేశారు.

## దోమల నివారణకు రసాయన పిచికారి

ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



కొత్తపల్లి - నంది పత్రిక : గ్రామీణ ప్రాంత ప్రజలు దోమల బారిన పడకుండా దోమల వ్యాప్తిని అరికట్టడానికి దోమల నివారణ రసాయనన్ని పిచికారి చేసినట్లు పంచాయతీ కార్యదర్శి అరుణ భాయ్ తెలిపారు మంగళవారం గువ్వలకుంట్ల గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు కాలనీలలో కాలువలు, గుంటలో నీరు నిల్వ ఉండడంతో వాటి ద్వారా దోమలు వాప్తి చెంది డెంగ్యూ టైఫాయిడ్ మలేరియా రోగాల బారిన ప్రజలు పడకుండా ఉండేందుకు దోమల నివారణ రసాయనాన్ని కాలనీలో కాలువలు, నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో పిచికారి చేయించారు

## జూబ్లీహిల్స్ బైపోల్ బరిలో కవితక్క పార్టీ..

జూబ్లీహిల్స్: తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ బైపోల్ హాట్ టాఫిక్‌గా మారింది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక అనివార్యం కాగా.. రేపో మాపో ఎన్నికల నోటిఫికేషన్ రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో అధికార కాంగ్రెస్ సహా.. బీఆర్ఎస్, బీజేపీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. హైదరాబాద్‌లో ప్రాతినిధ్యం లేని కాంగ్రెస్ ఎలాగైనా ఆ సీటును గెలుచుకోవాలని ప్రయత్నస్తుండగా.. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలని బీఆర్ఎస్, జీహెచ్ఎంసీ ఎన్నికల ముందు సత్తా చాటాలని బీజేపీ భావిస్తున్నాయి. అధికార కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, అంజన్ కుమార్ యాదవ్ వంటి నేతలు టికెట్ కోసం పోటీ పడుతుండగా.. బీఆర్ఎస్ నుంచి మాంగటి గోపినాథ్ భార్య సునీత బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. బీజేపీ సైతం బలమైన అభ్యర్థి కోసం అన్వేషణ ప్రారంభించింది.

ఇక తాజాగా మరో ఇంట్రెస్టింగ్ అంశం తెరపైకి వచ్చింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఫోకస్ పెట్టినట్లు తెలిసింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఆమెను ఇటీవల సస్పెండ్ చేయగా.. ఆ తర్వాత ఎమ్మెల్సీ పదవికి సైతం రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు కోసం సొంత పార్టీ పెట్టేందుకు కవిత సిద్ధమైనట్లు తెలిసింది. అందులో భాగంగానే తొలి అడుగుతోనే తానేంటో బలంగా చెప్పాలని భావిస్తున్న కవిత.. జూబ్లీహిల్స్ బైపోల్‌లో తన అభ్యర్థిని బరిలోకి దించాలని భావిస్తున్నారట. ఇప్పటికే పలువురు నేతలతో కవిత సమావేశమై ఈ విషయంపై చర్చించినట్లు తెలిసింది. దాదాపుగా అభ్యర్థి కూడా ఖరారైనట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో కవితతో విష్ణువర్ధన్ రెడ్డి ఇవాళ



ప్రత్యేకంగా సమావేశం కావటం ప్రాధాన్యత సంతరించుకుంది. వీరి భేటీలో ఎన్నికల్లో పోటీ చేయటంతో పాటు పలు కీలక అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అరగంటకు పైగా కవిత, విష్ణువర్ధన్ రెడ్డి మంతనాలు సాగినట్లు సమాచారం. అయితే కవితను కలిసిన తర్వాత విష్ణువర్ధన్ రెడ్డి మీడియాతో ముచ్చటించారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి దసరా వేడుకలకు ఆహ్వానం అందించేందుకు మాత్రమే కవితను కలిసినట్లు క్లారిటీ ఇచ్చారు. దసరా వేడుకలకు హాజరు కావాలని కవితకు ఆహ్వాన పత్రికను అందజేశానని విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

కానీ పొలిటకల్ సర్కిల్స్‌లో మాత్రం చర్చ వేరేలా ఉంది. జూబ్లీహిల్స్ బైపోల్ బరిలో తమ అభ్యర్థిని కవిత కచ్చితంగా నిలబెడతారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అలాగే, ఈ ఏడాది బతుకమ్మ సంబరాల సందర్భంగా కవిత తన కొత్త పార్టీ పేరును ప్రకటించే అవకాశాలు ఉన్నాయని జోరుగా ప్రచారం జరుగుతోంది.

## S.G.T.R.M ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఘనంగా ఓజోన్ డే

ఉదయం న్యూస్ శిరివెళ్ల




పర్యావరణ పరిరక్షణే ప్రథమ ప్రాధాన్యంకళాశాల ప్రిన్సిపల్ డా. జి. ఇంద్రావతిశిరివెళ్ళ : మండల పరిధిలోని యర్రగుంట్ల సమీపంలోని S.G.T.R.M ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 31వ ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల రసాయన శాస్త్ర శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా. జి. ఇంద్రావతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. ఇంద్రావతి మాట్లాడుతూ... ఓజోన్ పొర భూమి వాతావరణంలో ఒక రక్షణ కవచంలాంటిదన్నారు. ఇది సూర్యుని నుండి వచ్చే హానికరమైన UV కిరణాలను అడ్డుకుంటుందని తెలిపారు. ఓజోన్ పొరను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఓజోన్ పొర రక్షణ %-% భూమి భవిష్యత్తు నినాదంగా ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఆమె పిలుపునిచ్చారు. రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకుడు , NCC కో %-% ఆర్డినేటర్ ఖాసిం సాహెబ్ మాట్లాడుతూ... ప్రకృతి మనకు ప్రసాదించిన ఓజోన్ పొర ఒక వరం అని , దాన్ని సంరక్షించడం మన సమాజపు కర్తవ్యం అని హితవు పలికారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం , చెట్లు నాటడం , పర్యావరణానికి హాని చేసే రసాయనాలను నియంత్రించడం వంటి చర్యలతో ఈ లక్ష్యం సాధ్యమవుతుందని వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు పోస్టర్ ప్రజెంటేషన్లు , ప్రసంగాలు ఓజోన్ పొర ప్రాముఖ్యతను ప్రతిబింబించారు. అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది కూడా ఇందులో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. దింతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. పర్యావరణ పరిరక్షణలో అందరూ తమ వంతు పాత్ర పోషించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం అందరికీ ఒక అవగాహన కల్పించింది.

## సెప్టెంబర్ 21న బతుకమ్మ కుంట ఓపెన్..


హైదరాబాద్: బతుకమ్మ కుంట పేరు ఈమధ్య కాలంలో తరచుగా వార్తల్లో వినిపిస్తుంది. అంబర్ పేట్‌లో ఉన్న ఈ చెరువు.. కొన్ని సంవత్సరాల పాటు ఆక్రమణలు, న్యాయపరమైన సమస్యలతో వివాదాల్లో చిక్కుకుని ఉండి.. పట్టించుకునే నాథుడు లేక.. ఓ మురికి గుంతగా ఉండేది. అలాంటి ఈ చెరువును హైడ్రా పరిరక్షించి.. పునరుద్ధరణ పనులు చేపట్టింది. ఒకప్పుడు చెత్త కుప్పలాగా ఉన్న బతుకమ్మ కుంట హైడ్రా చర్యల వల్ల తన పాత రూపాన్ని తిరిగి పొందుతుంది. సెప్టెంబర్ చివరి నాటికి బతుకమ్మ కుంట పునరుద్ధరణ కార్యక్రమాలు పూర్తవుతాయని హైడ్రా కమిషనర్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

అనుకున్నట్లుగానే సెప్టెంబర్ 21న బతుకమ్మ కుంటను ప్రారంభించబోతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ కుంటను ప్రారంభించనున్నారు. హైడ్రా రంగంలోకి దిగక ముందు వరకు కూడా బతుకమ్మ కుంట పూర్తిగా పిచ్చి మొక్కలు, చెత్త చెదారంతో నిండిపోయింది. ఈక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు బతుకమ్మ కుంటను పునరుద్ధరించాలంటూ హైడ్రాను కోరారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా బతుకమ్మ కుంట సుందరీకరణ పనులు ప్రారంభించి.. దాని రూపు రేఖలను మార్చేసింది. రూ.7.40 కోట్లతో హైడ్రా అభివృద్ధి చేసింది. ప్రస్తుతం 5 ఎకరాల 12 గుంటల్లో ఉన్న బతుకమ్మ కుంట చుట్టూ.. హైడ్రా వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసింది. అందుకు అనుగుణంగా హైడ్రా పనులు చేపట్టింది. ఈ సంవ త్సరం బతుకమ్మ ఉత్సవాల కోసం బతుకమ్మ కుంట రెడీ అయ్యింది. బతుకమ్మ కుంటపై నెలకొని ఉన్న న్యాయపరమైన చిక్కులు కూడా వీడాయి. బతుకమ్మ కుంట ఉన్న స్థలం తనదేనంటూ ఓ వ్యక్తి హైకోర్టును ఆశ్రయించాడు. అయితే రెవెన్యూ, హైడ్రా, నీటిపారు దల వంటి సంబంధిత శాఖల అధికారులు సర్వే నంబర్ 563లోని భూ రికార్డులను పరిశీలించి కోర్టు లో కౌంటర్ దాఖలు చేశారు. దాదాపు నెల రోజుల పాటు దీనిపై వాదోపవాదాలు జరిగాయి. చివరకు ఈ భూమిపై పిటిషన్ దాఖలు చేసిన వ్యక్తికి ఎలాంటి హక్కు లేదని హైకోర్టు స్పష్టం చేసింది. బతుకమ్మ కుంటను చెరువుగానే గుర్తించాలని తుది తీర్పుని ‍చ్చింది. 1962-63 నాటి రెవెన్యూ రికార్డుల ప్రకారం చూసుకుంటే.. బాగ్ అంబర్‌పేట్‌లోని సర్వే నం.563లో 14.06 ఎకరాల విస్తీర్ణంలో బతుకమ్మ కుంట ఉంది. అయితే కాలక్రమేణా ఆక్రమణలు, కబ్జాల వల్ల చెరువు విస్తీర్ణం తగ్గుతూ వస్తోంది. ప్రస్తుతం కేవలం 5.15 ఎకరాల విస్తీర్ణంలో మాత్రమే కుంట మిగిలి ఉంది. అది కూడా నిర్మాణ వ్యర్థాలు, చెత్తతో నిండిపోయి.. మురికి కూపంలా మారింది. చివరకు హైడ్రా చొరవతో పాత రూపు తిరిగి పొందుతుంది.

# ఒక్కో బస్తాకు ఉచితంగా రూ.800 అకౌంట్‌లోకి జమ

ఆంధ్రప్రదేశ్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యూరియా వాడకంపై కీలక వ్యాఖ్యలు చేశారు. రైతులు యూరియా ఎక్కువగా వాడటం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. అమరావతిలో జరుగుతున్న జిల్లా కలెక్టర్ల సదస్సులో వ్యవసాయం గురించి చర్చిస్తూ ఆయన కీలక విషయాలు ప్రస్తావించారు. రైతులు యూరియాను ఎక్కువగా వాడకుండా చూడాలని ఆయన సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో క్యాన్సర్ టాప్-5 రోగాల జాబితాలో ఉందని.. యూరియా వాడకం ఇలాగే కొనసాగితే, క్యాన్సర్ కేసుల్లో నంబర్-1 స్థానానికి చేరుకుంటామని హెచ్చరించారు. వచ్చే సంవత్సరం నుంచి ఎంత అవసరమో అంతే యూరియాను వాడాలని సూచించారు. మైక్రో న్యూట్రియెంట్స్ సప్లిమెంట్స్ ద్వారా యూరియాను అందించాలన్నారు. యూరియా ఎక్కువ వాడితే పంటలు బాగా పండుతాయని అనుకోవడం సరికాదని.. యూరియా అతిగా వాడటం వల్ల కలిగే నష్టాల గురించి పంజాబ్‌ను ఒక ఉదాహరణగా తీసుకోవాలని చంద్రబాబు సూచించారు.

రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలని.. దీని కోసం వారికి ప్రోత్సహకాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు రైతులకు బంపరాఫర్ ప్రకటించారు. వచ్చే ఏడాది నుంచి యూరియా వాడకం తగ్గిస్తే రైతులకు ప్రోత్సాహం ఇస్తామన్నారు. యూరియా వాడకం తగ్గించే రైతులకు ఆర్థిక సహాయం అందిస్తామని.. ప్రతి బస్తా యూరియా తగ్గించినందుకు రైతులకు రూ. 800 ఇస్తామని హామీ ఇచ్చారు. యూరియా వాడకాన్ని తగ్గించాలని ప్రభుత్వం కోరుకుంటుందని.. రైతులు తక్కువ యూరియా వాడితే, వారికి డబ్బులు ఇస్తామన్నారు. ఉదాహరణకు.. ఒక రైతు ఈ నాలుగేళ్లు నాలుగు బస్తాల యూరియా వాడి, వచ్చే ఏడాది రెండు బస్తాలే వాడితే, అతనికి రూ. 1600 వస్తాయన్నారు. ఎందుకంటే ఒక్కో బస్తాకు రూ. 800 చొప్పున ప్రభుత్వం ఇస్తుంది కాబట్టి.. ఆ డబ్బులు రైతులకే ఇస్తామన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. రైతులు తక్కువ యూరియా వాడితే, వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు.



రైతులు ఎరువులు ఎక్కువగా వాడుతున్నారని, దీనివల్ల మిరపకాయలను చైనా వెనక్కి పంపిందని గుర్తు చేశారు. ఆక్వా రంగంలోనూ ఇలాంటి సమస్య వచ్చిందని.. యూరప్ దేశాలు మన ఉత్పత్తుల ధరలు తగ్గిస్తున్నాయన్నారు. ప్రజలు ఫైన్ వెరైటీ బియ్యం తినడానికి ఇష్టపడతారని.. లేకపోతే తినరన్నారు. ఆహారపు అలవాట్లు మారుతున్నాయని.. ప్రజలు కార్బోహైడ్రేట్లు తక్కువగా తీసుకుంటున్నారని చెప్పారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోవాలని సూచించారు. రాయలసీమలో మల్లీకల్చర్, కోస్తాలో హార్టికల్చర్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. యూరియా వాడకం తగ్గిస్తే రైతులకు ప్రోత్సహకాలు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రకటన ఆసక్తికరంగా మారింది. మరి రైతులు సీఎం పిలుపును స్వాగతించి యూరియా వాడకాన్ని తగ్గిస్తారో లేదో చూడాలి.

## మాంసం కోసం మరీ ఇంతలానా..



విజయవాడ: న్యూరాజరాజేశ్వరిపేటలో డయేరియా కేసులు వెలుగు చూసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మాంసం వినియో గాన్ని తగ్గించాలని స్థానికులను అధికారులు ఆదేశించారు. అలాగే మాంసం దుకాణాలను కూడా తాత్కాలికంగా మూసివేయాలని విజయ వాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అయితే న్యూరాజరాజేశ్వరిపేటలోని ఎక్కువ మంది ఆదివారం రోజున సమీపంలోని ప్రాంతాలకు వెళ్లి మాంసం కొనుగోలు చేసిన పరిస్థితి. ఆదివారం మాంసం తినడం అలవాటు కావటంతో ఆదేశాలు ఉన్న కూడా.. వాటిని పక్కనబెట్టి మాంసం కోసం పొరుగున ఉన్న ప్రాంతాలకు క్యూ కట్టారు. ఎక్కడైనా సమస్య ఉత్పన్నమై నప్పుడు పరిష్కారం కోసం ఓపిక అవసరం. అదే ఆరోగ్యానికి సంబంధించిన విషయమైతే ప్రభుత్వం, అధికారుల సూచనలు పాటించడం తప్పనిసరి. కరోనా సమయంలో ప్రజలంతా ఈ ఆదేశాలను తు.చా తప్పకుండా పాటించారు. ఎందుకంటే ప్రజారోగ్యానికి సంబంధించిన విషయంలో ప్రభుత్వంతో కలిసి పౌరులు పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు లభిస్తాయి. అయితే విజయవాడలోని న్యూరాజరాజేశ్వరిపేటలో మాత్రం విచిత్రమైన పరిస్థితి నెలకొంది. అధికారులు ఆదేశాలు జారీ చేసినా, ముందస్తుగా హెచ్చరించినా జనం మాట వినని పరిస్థితి. ఆదివారం చికెన్ మార్కెట్ల వద్ద పరిస్థితిని గమనిస్తే ఈ విషయం వెల్లడైంది. న్యూరాజరాజేశ్వరిపేటలో డయేరియా కేసులు వెలుగుచూడటంతో ప్రభుత్వం, అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రజలు మాంసం వినియోగం తగ్గించాలని సూచించారు. అలాగే న్యూరాజరాజేశ్వరిపేటలో మాంసం దుకాణాలను మూసివేయాలని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఆదేశించారు. దీంతో ఆదివారం రోజున న్యూరాజరాజేశ్వరిపేటలోని మాంసం దుకాణాలను మూసివేశారు. అయితే స్థానికులు మాత్రం పొరుగున ఉన్న ప్రాంతాలకు వెళ్లి మరీ మాంసం కొనుగోలు చేయడం గమనార్హం. అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ చాలా మంది.. అజిత్ సింగ్ నగర్, నున్న, ఇతర సమీప ప్రాంతాల్లోని చికెన్, చేపల దుకాణాలకు వెళ్లి మాంసం కొనుగోలు చేశారు. ఆదివారం కావటం.. సెలవు రోజున నాన్ వెజ్ వంటకాలు తినడం అలవాటు కావటంతో సమీప ప్రాంతాలకు వెళ్లి మాంసం కొనుగోలు చేశారు.

విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆదేశాలతో న్యూ రాజరాజేశ్వరిపేటలోని చికెన్ దుకాణాలు, రెస్టారెంట్లు, కర్రీపాయింట్లు, టీ స్టాల్స్, టిఫిన్ సెంటర్లు మూసివేశారు. ఒకటిన్నర కిలోమీటర్ల పరిధి మేరకు దుకాణాలను మూసివేశారు. అయితే స్థానికులు మాత్రం పొరుగున ఉన్న ప్రదేశాలకు వెళ్లి చికెన్, మటన్, చేపలు, బీఫ్ కొనుగోలు చేయడం గమనార్హం. అయితే డయేరియా బారిన పడిన కుటుంబాలు మాత్రం ఈ విషయంలో అధికారుల ఆదేశాలను తప్పకుండా పాటిస్తున్నాయి. డయేరియా బాధితుల ఆరోగ్యం క్రమంగా మెరుగుపరుతూ ఉండటంతో మాంసం వినియోగానికి ఆయా కుటుంబాలు దూరంగా ఉన్నాయి. మరోవైపు ఆదివారం అజిత్ సింగ్ నగర్‌లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ చికెన్ సెంటర్‌లో.. 30 కిలోలు పాడైపోయిన మాంసం నిల్వ ఉండటాన్ని గుర్తించారు. అలాగే ఓ బిరియానీ సెంటర్‌లో పాడైపోయిన ఐదు కేజీల చికెన్, గోంగూర కూర, చట్నీ గుర్తించి ధ్వంసం చేశారు. నిర్వాహకులకు చలానా విధించారు.

## పార్లమెంట్ సమావేశాల్లో ఎంపీల ప్రశ్నల వర్షం..



హస్తినాపురం: తెలుగువాణి బలంగా వినిపిస్తోంది. వివిధ సమస్యలు, అంశాలపై మన ఎంపీలు పార్లమెంట్ సమావేశాల్లో గళమెత్తుతున్నారు. పాలిటిక్స్ ఫర్ ఇంపాక్ట్ సంస్థ నివేదిక ప్రకారం ప్రశ్నలు అడిగిన విషయంలో జాతీయ సగటు కంటే ఏపీ ఎంపీల సగటు ఎక్కువ కావటం విశేషం. ఏపీలోని పార్టీలలో టీడీపీ ఎంపీలు ఎక్కువ ప్రశ్నలు సంధించగా.. అందులో విజయనగరం ఎంపీ కలిశెట్టి అగ్రస్థానంలో ఉన్నారు. అలాగే అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఎంపీల జాబితాలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అగ్రస్థానంలో ఉన్నారు.దేశ రాజధాని ఢిల్లీలో తెలుగువాణి బలంగా వినిపిస్తోంది. పార్లమెంట్ సమావేశాల్లో మన ఎంపీలు వివిధ సమస్యలపై ప్రశ్నలు సంధిస్తున్నారు. తమ గళం వినిపిస్తున్నారు. గత ఏడాది కాలంలో జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ ఎంపీలు మొత్తం 1576 ప్రశ్నలు లేవనెత్తారు. ఇందులో అత్యధికంగా తెలుగుదేశం పార్టీ ఎంపీలు 1081 ప్రశ్నలు లేవనెత్తగా.. ఆ తర్వాతి స్థానంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంది. వైసీపీ తరుపున ఆ పార్టీ ఎంపీలు 267 ప్రశ్నలు పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావించారు. ఏపీలోని బీజేపీ ఎంపీలు 134, జనసేన పార్టీ ఎంపీలు 94 ప్రశ్నలు సంధించారు. ఏపీ ఎంపీలు సగటున 71.6 ప్రశ్నలు లేవనెత్తగా.. జాతీయ సగటు కంటే ఈ మొత్తం ఎక్కువ కావటం విశేషం. ఈ విషయంలో జాతీయ సగటు 46.8గా ఉంది.ప్రశ్నల సగటు పరంగా కూడా టీడీపీ తొలిస్థానంలో ఉంది. టీడీపీ ఎంపీలు 77.2 ప్రశ్నలు అడిగితే, బీజేపీ ఎంపీలు 67.0 , వైసీపీ 66.8, జనసేన 47.0 ప్రశ్నలు లేవనెత్తారు. పాలిటిక్స్ ఫర్ ఇంపాక్ట్ నివేదికలో ఈ విషయం వెల్లడైంది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ ఎంపీలు 217 పార్లమెంట్ చర్చల్లో పాల్గొన్నారని.. టీడీపీకి చెందిన 14 మంది ఎంపీలు 125 డిబేట్లలో పాల్గొనగా.. వైసీపీ నలుగురు ఎంపీలు 42 డిబేట్లలో, బీజేపీకి చెందిన ఇద్దరు ఎంపీలు 22 డిబేట్లలో పాల్గొన్నారని వెల్లడించింది. మరోవైపు పార్లమెంట్ సమావేశాలకు హాజరు విషయంలోనూ మన ఎంపీలు మెరుగ్గానే ఉన్నారు. ఏపీ ఎంపీల సగటు హాజరు శాతం 83.9గా ఉంది. ఈ విషయంలో జాతీయ సగటు 86.8గా ఉంది. బీజేపీ ఎంపీల హాజరు శాతం87.5గా ఉంటే.. టీడీపీ ఎంపీల హాజరు శాతం 86.2గా ఉంది. జనసేన 82.4 హాజరు శాతం, వైసీపీ ఎంపీల హాజరు శాతం 74.6గా ఉంది. పాలిటిక్స్ ఫర్ ఇంపాక్ట్ సంస్థ అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఎంపీల జాబితాను కూడా వెల్లడించింది. సభ్యులు అడిగిన ప్రతి ప్రశ్నకు ఒక పాయింట్, పాల్గొన్న ప్రతి డిబేట్‌కు మూడు పాయింట్లు, హాజరుకు 0.5 పాయింట్లు కేటాయించారు. ఈ లెక్కన టీడీపీ పార్లమెంటరీ నేత , నరసరావుపేట ఎంపి లావు కృష్ణ దేవరాయలు అగ్రస్థానంలో నిలిచారు, వైసీపీ ఎంపీ మద్దిల గురుమూర్తి రెండవ స్థానంలో, జనసేన ఎంపీ బాలశౌరి మూడవ స్థానంలో నిలిచారు. జీఎం హరీష్ బాలయోగి, కలిశెట్టి అప్పలనాయుడు , టి. కృష్ణప్రసాద్ ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. మరోవైపు ఏడాది పార్లమెంట్ సమావేశాల్లో ఏపీ ఎంపీలు 71.6 ప్రశ్నలు లేవనెత్తగా.. విజయనగరం టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అత్యధికంగా ప్రశ్నలు సంధించారు. ఆయన ఒక్కరే పార్లమెంట్ సమావేశాల్లో 89 ప్రశ్నలు అడిగారు. ఆ తర్వాతి స్థానంలో 84 ప్రశ్నలతో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఉన్నారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ 82 ప్రశ్నలు, వైఎస్ అవినాష్ రెడ్డి 80 ప్రశ్నలు అడిగినట్లు పాలిటిక్స్ ఫర్ ఇంపాక్ట్ నివేదిక వెల్లడించింది.

## రైల్వే స్టేషన్‌లో ఎయిర్‌పోర్ట్ రేంజ్‌లో రూమ్స్..



రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల కోసం కొత్తగా విశ్రాంతి గదులు అందుబాటులోకి వచ్చాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు, వేరే రైలు కోసం ఎదురు చూసేవారు ఇక్కడ సేద తీరవచ్చు. ఈ గదులను హోటల్ తరహాలో ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసింది. రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ పశ్చిమ టర్మినల్ వైపు, ఒకటో ప్లాట్‌ఫామ్ దగ్గర జనరల్ టికెట్ బుకింగ్ కౌంటర్ పైన ఈ గదులు ఉన్నాయి. ఇవి ప్రయాణికులకు బస చేయడానికి, అలసట తీర్చుకోవడానికి వీలుగా ఉంటాయి. ఈ గదులు ఆధునిక సౌకర్యాలతో ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటాయి.. ఈ రెస్ట్ రూమ్స్‌లో ప్రయాణికులు హాయిగా విశ్రాంతి తీసుకోవచ్చు. ఆధునిక సౌకర్యాలతో ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన రెస్ట్ రూమ్స్‌లో.. ఫ్యామిలీ ఎగ్జిక్యూటివ్ రూములు, డబుల్ బెడ్ రూములు, సింగిల్ బెడ్ క్యాబిన్లు, డార్మిటరీలు అద్దెకు తీసుకోవచ్చు. వీటిని గంటల చొప్పున ఆన్‌లైన్ లేదా ఫోన్ ద్వారా బుక్ (అద్దె ప్రాతిపదికన) చేసుకోవచ్చు. నేరుగా కౌంటర్లో కూడా బుక్ చేసుకోవచ్చు. ఇక్కడ ఫ్యామిలీ ఎగ్జిక్యూటివ్ రూములు రెండు ఉన్నాయి. డబుల్ బెడ్ రూములు మూడు, సింగిల్ బెడ్ క్యాబిన్లు ఐదు ఉన్నాయి. తొమ్మిది డార్మిటరీలు కూడా ఉన్నాయి. అన్ని గదుల్లోనూ ఎయిర్ కండిషనింగ్, వైఫై, టీవీ వంటి సౌకర్యాలు ఉన్నాయి. ఎగ్జిక్యూటివ్ రూముల్లో టీవీ, కింగ్‌సైజ్ కాట్, సింగిల్ కాట్ బెడ్‌లు అందుబాటులో ఉన్నాయి. అలాగే సోఫా, టీపాయ్, సీటర్ సోఫా, రైల్ నీర్ వాటర్ బాటిల్, గ్లాసులు కూడా అందుబాటులో ఉంటాయి. అటాచ్డ్ వాష్‌రూమ్, వెస్ట్రన్ టాయిలెట్ (ఆధునిక మరుగుదొడ్లు) ఉన్నాయి. వాష్‌బేసిన్, వేడినీటి సౌకర్యం, బాత్ టవల్స్, బాడీ వాష్, షాపులు కూడా ఉంటాయి. ఈ గదుల నిర్వహణ బాధ్యతను ఒక ప్రైవేటు సంస్థకు అప్పగించగా.. నిర్ణయించిన ధరల ప్రకారం గదులను అద్దెకు ఇస్తారు. 6, 9, 12, 24 గంటల చొప్పున అద్దెకు తీసుకోవచ్చు. ఒకవేళ ఎవరికైనా గదులు కావాలంటే.. వారు వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. లేని పక్షంలో 0883-2941010 నంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు. నేరుగా కౌంటర్లో కూడా తీసుకోవచ్చు. ప్రయాణికులు ఈ సౌకర్యాలను ఉపయోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## యూరియా కంటే ధర తక్కువ

ఆంధ్రప్రదేశ్‌లో యూరియా కొరత వ్యవహారం పొలిటికల్ హీట్ పెంచింది. ప్రభుత్వం యూరియా కొరత లేదంటే.. ప్రతిపక్షాలు మాత్రం రైతులకు సకాలంలో యూరియా అందడం లేదని చెబుతున్నాయి. అయితే రైతులు ఇకపై యూరియా కోసం ఎదురు చూడకుండా, షాపుల దగ్గర గంటల తరబడి నిలబడకుండా సరికొత్త ఆలోచన చేసింది ప్రభుత్వం. రైతులకు యూరియా కష్టాల నుంచి బయటపడేసేందుకు నానో యూరియా అందుబాటులోకి వచ్చింది. యూరియా బస్తాలను మోసుకెళ్లే పనిలేకుండా.. జస్ట్ అర లీటరు నానో యూరియా వాడితే సరిపోతుంది అంటున్నారు. కేవలం రూ.225కు కొనుగోలు చేయొద్దు.. ఇది పంటలకు పోషకాలను అందిస్తుంది. వరి, పత్తి వంటి పంటలపై నానో యూరియా పిచికారి చేయొచ్చంటున్నారు. రాష్ట్రంలో రైతులకు అవగాహన కల్పిస్తుండటంతో నానో యూరియా వాడకం బాగా పెరిగింది. నానో యూరియా వాడకం రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందంటున్నారు. ఇది పైరుకు పోషకాలను అందిస్తుంది.. రైతులు దీనిని ఉపయోగించి మంచి దిగుబడి పొందవచ్చు.



వ్యవసాయానికి సంబంధించి శాస్త్రవేత్తలు యూరియాకు బదులుగా నానో యూరియా వాడమని సూచిస్తున్నారు. సాధారణ యూరియా బస్తాలో ఉండే పోషకాలు, అర లీటరు నానో యూరియాలో ఉంటాయంటున్నారు. యూరియా గుళికల రూపంలో ఉంటే.. నానో యూరియా ద్రవ రూపంలో ఉంటుంది. సాధారణంగా రైతులు ఉపయోగించే యూరియాలో కణాల పరిమాణం 2.8-4 మిల్లీ మైక్రాన్లు ఉంటే.. అందులో మొక్కకు 30 శాతం వరకు మాత్రమే చేరుతుంది. మిగిలిన యూరియా వృథానే (నీటిలో, భూమిలో కలిసి కాలుష్యం చేస్తుంది) అంటున్నారు. అదే నానో యూరియా కణాల పరిమాణం 32 నానో మైక్రాన్లు ఉంటుంది.. ఏకంగా 80 శాతం పైగా మొక్కకు చేరుతుంది అంటున్నారు.. నానో యూరియా వల్ల వృథా ఉండదు, కాలుష్యం కూడా తగ్గుతుందంటున్నారు. రైతులు ఉపయోగిస్తున్న సాధారణ యూరియా వేర్ల ద్వారా మొక్కకు అందడానికి ఆలస్యం అవుతుంది. నానో యూరియా జస్ట్ అలా మొక్కల ఆకులపై పిచికారి చేయగానే నేరుగా పత్రహరితానికి చేరి వెంటనే ప్రభావం చూపిస్తుంది అంటున్నారు శాస్త్రవేత్తలు. ఒక్క ఎకరాకి జస్ట్ అర లీటర్ నానో యూరియా చాలు.. దీన్ని లీటర్‌కు 4 ఎంఎల్ చొప్పున 120 లీటర్ల నీటిలో కలపాలని సూచిస్తున్నారు. దీనిని డ్రోన్ ద్వారా అయితే కనుక ఎకరానికి 350-400 ఎంఎల్ సరిపోతుంది.

యూరియా బస్తా (45 నుంచి 50 కిలోలు) ధర రూ.266 ఉండగా.. వ్యాపారులు రూ.100 అదనంగా వసూల చేస్తే మొత్తం రూ.366 పడుతుంది. రవాణా ఖర్చు నుంచి పొలంలో చల్లేందుకు కలిపి బస్తాకు మొత్తం ఖర్చు రూ.700 వరకు అవుతుంది. దీని బదులుగా నానో యూరియా అర లీటర్ రూ.225కే వస్తుంది.. బస్తాలు మోయాల్సిన పని కూడా లేదు. తక్కువ ఖర్చులోనే నాన యూరియాను ఉపయోగించొచ్చు. రైతులు ఉపయోగించే యూరియా గుళికల వల్ల మొక్కలు పచ్చగా అవుతాయి.. నానో యూరియా ఉపయోగిస్తే మొక్కలు పచ్చగా రావు. ఈ అపోహ వల్లే చాలామంది రైతులు నానో యూరియా ఉపయోగించడం లేదని శాస్త్రవేత్తలు అంటున్నారు. నానో యూరియాను పూత, గింజ దశలో పిచికారీ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయంటున్నారు. నానో యూరియా, నానో జింక్ కూడా పిచికారీ చేసుకోవచ్చు అంటున్నారు. ఈ క్రమంలో వ్యవసాయశాఖ ద్వారా నానో యూరియా వాడకంపై రైతుల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అయితే గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది నానో యూరియా వాడకం పెరిగిందంటున్నారు.



## రైలు ప్రయాణికులు ఎగిరి గంతేసే వార్త..

ఆంధ్రప్రదేశ్: పశ్చిమ గోదావరి జిల్లా ప్రజలకు కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ రెండు శుభవార్తలు అందించారు. నరసాపురం నుండి సికింద్రాబాద్ మీదుగా మైసూరుకు ఒక ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 19 నుండి ప్రారంభం కానుంది. అంతేకాకుండా, చెన్నై నుండి నరసాపురం వరకు వందే భారత్ రైలును నడపడానికి రైల్వే శాఖ ఆమోదం తెలిపింది. త్వరలోనే దీనికి సంబంధించిన ప్రకటన వెలువడనుంది.

మరో ఎక్స్‌ప్రెస్ రైలుకు సంబంధించి అప్డేట్ వచ్చింది. నరసాపురం నుంచి సికింద్రాబాద్‌కు ఎక్స్‌ప్రెస్ రైలు నడవనుంది.. ఈ రైలులో మైసూరు వరకు ప్రయాణించే అవకాశం ఉంటుంది. ఈ మేరకు కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ట్వీట్ చేశారు. 'పశ్చిమ గోదావరి జిల్లా ప్రజలకు మరో తీపి కబురు. నరసాపురం నుంచి మైసూరుకు (హైదరాబాద్ మీదుగా) ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ట్రైన్ 07033 / 07034 కు ఆమోదం లభించింది. ఈ నెల 19 నుంచి ఈ ట్రైన్ సర్వీస్ ప్రారంభం అవ్వనుంది. ఈ ఎక్స్‌ప్రెస్ రైలుతో హైదరాబాద్‌కు ప్రయాణించే పశ్చిమ గోదావరి జిల్లా ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. నరసాపురం ప్రజలకు మెరుగైన రైలు సేవలు అంచించడానికి ఇంకా కృషి చేస్తాను అని హామీ ఇస్తున్నాను' అన్నారు. ఈ రైలు వారంలో రెండు రోజులు (శుక్రవారం, సోమవారం) అందుబాటులో ఉంటుందని శ్రీనివాసవర్మ తెలిపారు.

## భక్తులు వాటిని అక్కడ ఉంచొద్దు..

తిరుమల: శ్రీవారికి దర్శనం కోసం వచ్చే భక్తుల్ని పోలీసులు అలర్ట్ చేశారు. ఓ ఘరానా దొంగను అరెస్ట్ చేయగా.. ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు తెలిశాయి. ఈ క్రమంలో తిరుమలకు వచ్చే భక్తులకు కొన్ని సూచనలు చేశారు. తిరుమలకు దర్శనార్థమై వచ్చిన భక్తులు తమ విలువైన వస్తువులు జాగ్రత్తగా ఉంచుకోవాలని కోరారు. శ్రీవారి భక్తులు దర్శనార్థమై తిరుమలకు సొంత వాహనాలలో వచ్చినప్పుడు పార్కింగ్ చేసిన కార్లలో విలువైన వస్తువులు, డబ్బు కానీ , మొబైల్స్, లాప్టాప్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు కానీ ఉంచొద్దని సూచించారు. టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించే లాకర్లలో తమ విలువైన వస్తువులు భద్రపరచి, తగిన రసీదు పొంది మరలా దర్శనానంతరం తిరిగి తీసుకోవాలని సూచించారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని పోలీసులు సూచించారు. మూడు రోజుల క్రితం తిరుమలలో భక్తుల ఫోన్లు, విలువైన వస్తువులు దొంగిలిస్తున్న కిషోర్‌రెడ్డి అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. నకిలీ ఆధార్ కార్డుతో లాకర్లు తీసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. నల్గొండ జిల్లాకు చెందిన మెట్టు కిషోర్‌రెడ్డి తిరుమలలో భక్తుల్లా కలిసిపోయి వారి ఫోన్లు, విలువైన వస్తువులు దొంగిలించేవాడు. కొంతకాలంగా కిషోర్‌రెడ్డి తిరుమలకు వస్తున్నాడు.. యాత్రికుల వసతి సముదాయం-3లో నకిలీ ఆధార్ కార్డు, ఫోన్ నంబర్లతో లాకర్లు తీసుకునేవాడు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో భక్తుల బ్యాగుల్లోంచి సెల్‌ఫోన్‌లు, విలువైన వస్తువులు దొంగిలించేవాడు. గత నెలలో సీటైప్ క్వార్టర్స్‌లో ఒక ఇంటి తలుపు పగులగొట్టి 20 గ్రాముల బంగారం, రూ.40 వేలు దొంగిలించాడు. బాధితులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. తిరుమల టూటౌన్ పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేశారు. ఈ క్రమంలో కిషోర్‌రెడ్డిని అరెస్ట్ చేశారు. అతడి నుంచి 15 మొబైల్స్, 20 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. కిషోర్ రెడ్డి గురించి ఆరా తీయగా జల్సాలకు, ఆన్‌లైన్ గేమింగ్‌కు అలవాటు పడి కుటుంబానికి దూరంగా ఉంటూ, సంచార జీవనం కొనసాగిస్తున్నట్లు గుర్తించారు. గత కొంతకాలంగా కిషోర్ రెడ్డి తిరుమలకు వస్తూ భక్తుడి రూపంలో ఫేక్ ఆధార్ కార్డు, తప్పుడు ఫోన్ నెంబర్ ద్వారా లాకర్ తీసుకుని నిద్రిస్తున్న భక్తుల నుంచి బ్యాగులు, మొబైల్స్, విలువైన వస్తువులు దొంగిలించుకొని వెళుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఇలాంటి వ్యక్తుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు..

## దోశ మారినందుకు కత్తితో దాడి..

ఆర్డర్ ఇచ్చిన దోశ కాకుండా వేరే దోశ ఇచ్చారేంటని ప్రశ్నించినందుకు హోటల్ సిబ్బంది ఓ కస్టమర్‌పై కత్తితో దాడి చేశాడు. విజయవాడ వైఎస్సార్ కాలనీ సర్కిల్‌లోని వెల్‌కమ్ హోటల్‌లో ఈ ఘటన జరిగింది. శనివారం రాత్రి వెల్‌కమ్ హోటల్‌కు టిఫిన్ కోసం వెళ్లిన అబ్దుల్ కరీం.. ఉప్మా దోశ పార్సిల్ కావాలని ఆర్డర్ చేశాడు. కొద్దిసేపటి తర్వాత.. వాళ్లు ఇచ్చిన దోశ పార్శిల్ తీసుకుని కరీం వెళ్లిపోయాడు. తీరా ఇంటికి వెళ్లి చూసిన తర్వాత పార్సిల్‌లో ఉప్మా దోశ బదులు.. ప్లెయిన్ దోశ ఉంది. ఇదేంటని తిరిగి హోటల్‌కు వచ్చిన అబ్దుల్ కరీం.. హోటల్ సిబ్బందిని ఇలా ఎందుకు చేశారని నిలదీశాడు. ఈ క్రమంలోనే హోటల్ సిబ్బందితో కరీంకు.. మాటామాట పెరగింది. అది గొడవకు దారితీసింది. సహనం కోల్పోయిన హోటల్ సిబ్బంది అబ్దుల్ కరీంపై కత్తితో దాడి చేశారు. దీంతో ఆయన మెడపై తీవ్ర గాయం అయ్యింది. ఈ క్రమంలోనే తీవ్ర రక్తస్రావం అయ్యింది. వెంటనే ఆయన్ను బంధువులు ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. అయితే, కరీం బంధువులు హోటల్ యజమానులను నిలదీశారు. దీంతో వారు.. తప్పు జరిగింది.. మేం ఏం కావాలని చేయమనలేదని వివరణ ఇచ్చారు. దీనికి సంబంధించి ఓ వీడియో బయటకు వచ్చింది. అయితే, కరీం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న కొత్తపేట పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఏదేమైనప్పటికి.. గొడవ జరిగితే కత్తితో దాడి చేస్తారా అని నెటిజెన్లు ప్రశ్నిస్తున్నారు. తీవ్ర రక్తస్రావంతో మనిషి ప్రాణాలు పోతే పరిస్థితి ఏంటని అంటున్నారు. ఇలాంటి సంఘటనలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఉదయం న్యూస్



# చిరంజీవి అలాంటివాడు కాదు..




ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ , మెగాస్టార్ చిరంజీవి మధ్య ఎంతో కాలంగా అనుబంధం కొనసాగుతోంది. ఏ విషయాన్నైనా నిర్మొహమాటంగా మాట్లాడే యండమూరి కొన్నిసార్లు మెగా ఫ్యాన్స్ నుంచి ట్రోలింగ్‌కి కూడా గురయ్యారు. యండమూరి రాసిన అభిలాష, రాక్షసుడు, డబ్బు ది పవరాఫ్ డబ్బు, నల్లంచు తెల్లచీర వంటి నవలలు చిరంజీవి కథానాయకుడిగా తెరకెక్కాయి.

యండమూరి డైరెక్షన్లో చిరంజీవి ఓ సినిమాలో నటించారు. అదే 'సువర్ణపురం పోలీస్‌స్టేషన్'. కానీ ఈ సినిమా కమర్షియల్‌గా సక్సెస్ కాలేదు. చిరంజీవి 70వ పుట్టినరోజు సందర్భంగా శనివారం కళారవిందం సంస్థ యండమూరి వీరేంద్రనాథ్‌కి జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిరంజీవితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయన గురించి కొన్ని కీలక విషయాలు వెల్లడించారు.



'చిరంజీవి సినిమా నిర్మాణంలో, కథల విషయంలో కల్పించుకుని డైరెక్టర్లకు సూచనలు చేస్తుంటారని చాలామంది అనుకుంటారు. కానీ అది నిజం కాదు. ఆయనతో నేను 15 సినిమాలకు పనిచేశా. తనకు సంబంధం లేని విషయాల్లో ఆయన ఏనాడూ వేలు పెట్టడం చూడలేదు. ఆయన కేవలం నటుడిగా తన పని తాను చేసుకుని వెళ్లిపోయారు. చిరంజీవిపై ఇలాంటి వార్తలు రావడం కరెక్ట్ కాదు' అని యండమూరి వీరేంద్రనాథ్ తెలిపారు. చిరంజీవిపై ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. కొంతకాలం క్రితం ఓ ఇంజనీరింగ్ కాలేజీ ఫంక్షన్ కు చీఫ్ గెస్టుగా హాజరైన యండమూరి వీరేంద్రనాథ్.. చిరంజీవి కుమారుడు రామ్‌చరణ్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'రామ్‌చరణ్‌ని హీరోని చేయాలని చిన్నప్పటి నుంచి వాళ్లమ్మ సురేఖ వాడికి కరాటే, డ్యాన్స్ నేర్పించేది. చరణ్‌కి దవడ సరిగ్గా ఉండేది కాదు. ఆపరేషన్ చేసి దాన్ని సవరించారు. 'మగధీర'తో వాడు స్టార్ హీరో అయ్యాడు' అని అన్నారు. అప్పట్లో ఆయన చేసిన వ్యాఖ్యలు మెగా ఫ్యాన్స్‌కి ఆగ్రహం తెప్పించాయి. యండమూరి రాసిన పుస్తకాల ఆవిష్కరణ సభలకు గతంలో చిరంజీవి చాలాసార్లు హాజరయ్యారు. తాజాగా తాను చిరంజీవి జీవిత చరిత్రను రాస్తున్నానని యండమూరి ప్రకటించారు.

# ఆ రిలేషన్స్‌తో జీవితం నాశనమైంది..



బాలీవుడ్‌లో ఓ దశాబ్దం పాటు అగ్ర హీరోయిన్‌గా కొనసాగి ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించింది మనీషా కొయిరాలా. సుభాష్ ఘయ్ తీసిన '1942 ఎ లవ్ స్టోరీ' సినిమాలో మనీషా కొయిరాలా అందాన్ని మర్చిపోవడం బాలీవుడ్ ప్రేక్షకులకి అంత తేలిక కాదు. అంతలా మెస్మరైజ్ చేసింది మనీష. నేపాల్‌లో పుట్టి పెరిగిన మనీషా 'సౌదాగర్' అనే హిందీ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఆపై తెలుగు, తమిళ తెరపైనా తన అందం, అభినయంతో ప్రేక్షకులను అలరించింది. 'క్రిమినల్' మూవీలో ఆమె అందాలు, అమాయకత్వం తెలుగు ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. సౌత్‌లో ఆమె చేసిన బొంబాయి, ఒకేఒక్కడు చిత్రాలు ఘనవిజయం సాధించాయి. 2010లో తమ దేశానికి చెందిన వ్యాపారవేత్త సామ్రాట్ దహల్‌ను పెళ్లి చేసుకోగా.. 2012లో వీరిద్దరూ విడిపోయారు. అనుకోకుండా అదే ఏడాది అండాశయ క్యాన్సర్ బారిన పడింది. రెండేళ్ల పాటు చికిత్స తీసుకున్నాక దాని నుంచి కోలుకుని సాధారణ జీవితాన్ని గడుపుతోంది. ప్రస్తుతం తన వయసు పాత్రలు పోషించేందుకు సిద్ధమై బాలీవుడ్‌లో అవకాశాల కోసం ప్రయత్నిస్తోంది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, వ్యక్తిగత జీవితానికి సంబంధించి అనేక విషయాలు షేర్ చేసుకుంది.

వెండితెరపై గ్లామర్‌ను గుబాళింపజేసిన మనీషా కొయిరాలా చాలా అఫైర్లు నడిపించినట్లు బాలీవుడ్‌లో కథలు కథలుగా చెప్పుకునేవారు 1996లో 'అగ్ని సాక్షి'లో కలిసి నటించినప్పుడు ఆమెకు నానా పటేకర్‌తో అనుబంధం ఏర్పడింది. అప్పటికే పెళ్లయిన నానా పటేకర్ తరుచూ తెల్లవారుజామన మనీషా ఇంటి నుంచి తిరిగి రావడాన్ని చాలామంది గమనించేవారు. తమ గురించి ఎవరేమనుకున్నా వారు మాత్రం ఏమీ పట్టనట్లుగా వ్యవహరించేవారు. ఆ తర్వాత 'సౌదాగర్'లో నటించిన వివేక్ ముష్రాన్‌తో, 'మార్కెట్' సినిమాలో ఆర్యన్ వెడ్‌తోనూ ఆమె సంబంధాలు కొనసాగించినట్లు వార్తలొచ్చాయి. అలాగే డీజే హుస్సేన్, క్రిస్పిన్ కొనరాయ్, సిసిల్ అంథోనీ, డోరిస్ వంటి పేర్లు కూడా వినిపించాయి. ఈ మొత్తం అనుభవాల తర్వాత 2010లో సామ్రాట్ దహాయ్‌ని ఆమె వివాహం చేసుకోగా రెండేళ్లకే విడాకులు తీసుకుంది.

తాజాగా తన రిలేషన్స్ గురించి మనీషా కొయిరాలా స్పందిస్తూ.. 'నా లైఫ్‌లో ఈ రిలేషన్‌షిప్స్ వల్ల చాలా టైమ్, ఎనర్జీ వేస్ట్ చేసుకున్నాను. ఇది నా వ్యక్తిగత జీవితంపైనా ప్రభావం చూపించింది. ప్రస్తుతం నేను సింగిల్‌గా ఉన్నా జీవితం ప్రశాంతంగా ఉంది. ఒంటరితనపు భావన కలుగుతున్నా కొన్ని సమయాల్లో ఆ ఆలోచనల నుంచి బయటికొచ్చి స్వతంత్రంగా జీవించడం గొప్ప అనుభవం' అని చెప్పుకొచ్చింది మనీషా కొయిరాలా.

# మెగాఫోన్ పట్టనున్న సమంత..



తన అభినయంతో ప్రేక్షకులను అలరించిన సమంత, నిర్మాతగా కూడా తన ప్రతిభను నిరూపించుకుంది. ఫిలిం నగర్లో వినిపిస్తున్న టాక్ ప్రకారం, సమంత త్వరలోనే దర్శకురాలిగా మారనుందట. ఈ ప్రాజెక్ట్ కోసం కథను కూడా సిద్ధం చేసిందని చెబుతున్నారు. కొత్త ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో సమంత సినిమాలు నిర్మిస్తున్న విషయం తెలిసిందే. నిర్మాతగా 'శుభం' అనే చిత్రాన్ని తీయగా ప్రేక్షకులు ఆదరించారు. ఇప్పుడు దర్శకురాలిగా కూడా సమంత తన ప్రతిభను చూపుతుందా అన్న ఆసక్తి సినీ వర్గాల్లో నెలకొంది.

హీరోయిన్ సమంత గురించి పరిచయం అక్కర్లేదు. 2010లో 'ఏం మాయ చేశావె' అంటూ ప్రేక్షకుల్ని మాయ చేసిన ఈ చెన్నై చంద్రం అక్కడి వెనుదిరిగి చూసుకోలేదు. తెలుగు, తమిళ భాషల్లో అగ్ర హీరోలందరితో నటించి స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. ఆ తర్వాత అక్కినేని నాగచైతన్యని వివాహం చేసుకోగా.. మూడేళ్లకే వారి బంధం బీటలు వారింది. విడాకుల తర్వాత ఊ అంటావా మావా ఊఊ అంటావా అంటూ 'పుష్ప'లో ఐటెమ్ సాంగ్‌తో ఇరగదీసింది. 'ది ఫ్యామిలీ మెన్' వెబ్ సిరీస్‌లో శృంగార సన్నివేశాల్లో రెచ్చిపోయి నటించింది. కొన్నాళ్ల క్రితం మయోసైటిస్ అనే వ్యాధి బారిన పడిన సమంతా చాలా ఇబ్బందులు పడింది. దాని చికిత్స కోసం విదేశాలకు సైతం వెళ్లింది. ఈ మధ్యకాలంలో నిర్మాతగా మారిని ఆమె ట్రాటాలా మూవింగ్ పిక్చర్స్ అనే బ్యానర్ ఏర్పాటు చేసిన కొత్త నటీనటులతో 'శుభం' అనే చిత్రాన్ని నిర్మించింది. నిర్మాతగా తొలి చిత్రంతోనే హిట్టు అందుకున్న సామ్.. తాజాగా 'మా ఇంటి బంగారం' అనే చిత్రంలో నటిస్తూనే దానికి నిర్మాతగా వ్యవహరిస్తోంది. అంతేకాకుండా బాలీవుడ్‌లో 'సిటాడెల్' వెబ్ సిరీస్‌తో ఆకట్టుకున్న ఆమె మరో ఆసక్తికరమైన వెబ్ సిరీస్‌లోనూ నటిస్తోంది.

తాజాగా సమంతకు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త వెలుగులోకి వచ్చింది. ఇప్పటివరకు నటిగా, నిర్మాతగా డ్యుయెల్ రోల్ పోషించిన సమంత.. ఇప్పుడు మెగా ఫోన్ పట్టబోతుందట. ఈ వార్త ఇప్పుడు సినీ ఇండస్ట్రీలో హాట్‌టాపిక్‌గా మారింది. ఓ వైపు నటిగా, నిర్మాతగా సినిమాలతో బిజీగా ఉంటూనే మరోవైపు ఎంట్రప్రెన్యూర్‌గా సమంత అనేక రంగాల్లో రాణిస్తోంది. చాలా సంస్థల్లో పెట్టుబడులు పెట్టి కోట్ల రూపాయలు ఆర్జిస్తోంది. ఇంత బిజీగా ఉన్న ఆమె ఇప్పుడు దర్శకురాలిగా మారాలని నిర్ణయించుకోవడం ఆసక్తి రేపుతోంది. ఇప్పటికే ఓ కథని సిద్దం చేసుకుందని.. త్వరలోనే ఈ ప్రాజెక్టు సెట్స్ మీదికి వెళ్లనుందని వార్తలు వినిపిస్తున్నాయి. తన సొంత బ్యానర్‌పై అందరూ కొత్త నటీనటులతో ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారట. అంటే ఈ సినిమాకి నిర్మాత, డైరెక్టర్ సమంతనే అన్నమాట. అయితే ఈ వార్త నిజమా? కాదా? అన్నది తేలాల్సి ఉంది.

# హీరోగా మహేష్ బాబు అన్న కొడుకు..






ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మరో హీరో రాబోతున్న సంగతి తెలిసిందే. సూపర్ స్టార్ మహేష్ బాబు అన్న రమేష్ బాబు కొడుకు జయకృష్ణ త్వరలో తెరంగేట్రం చేయనున్నాడు. 'Rx100' డైరెక్టర్ అజయ్ భూపతి చేతుల మీదుగా ఈ నట వారసుడు హీరోగా పరిచయం కాబోతున్నాడని చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు కానీ, ఇండస్ట్రీలో వినిపిస్తున్న టాక్ ప్రకారం వచ్చే నెలలో ఈ ప్రాజెక్ట్ సెట్స్ మీదకు వెళ్తుందని తెలుస్తోంది. తాజాగా ఈ సినిమా గురించి మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ చక్కర్లు కొడుతోంది. బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీని జయకృష్ణకు జోడీగా పరిశీలిస్తున్నారని అంటున్నారు. దాదాపు ఈ యంగ్ బ్యూటీనే హీరోయిన్ గా ఫైనలైజ్ చేసే అవకాశం ఉందని ఫిలిం సర్కిల్స్ లో చెప్పుకుంటున్నారు. రాషా ఈ ఏడాది ప్రారంభంలో 'ఆజాద్' అనే సినిమాతో హీరోయిన్ గా పరిచయమైంది. ఇప్పుడు జయకృష్ణ డెబ్యూ మూవీతో టాలీవుడ్ లో అడుగుపెట్టనుందని తెలుస్తోంది.

ఒకప్పుడు బాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా రాణించిన రవీనా టాండన్.. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. 'రథ సారధి', 'బంగారు బుల్లోడు', 'ఆకాశ వీధిలో' 'పాండవులు పాండవులు తుమ్మెద' వంటి తెలుగు చిత్రాల్లో నటించారు. సెకండ్ ఇన్నింగ్స్ లో సపోర్టింగ్ రోల్స్ తో బిజీగా గడుపుతోంది. 'కేజీఎఫ్ 2' లాంటి చిత్రాల్లో కీలక పాత్రల్లో మెరిశారు. అయితే ఇప్పుడు తన కుమార్తె రాషా తడానీని హీరోయిన్ గా నిలబెట్టాలని రవీనా భావిస్తున్నారు. 'ఆజాద్' ఆశించిన స్థాయిలో ఆడకపోయినా, రాషాకి మంచి పేరు తెచ్చిపెట్టింది. రవీనా టాండన్ కూతురు తెలుగు డెబ్యూ గురించి గతేడాదే వార్తలు వచ్చాయి. నందమూరి మోక్షజ్ఞ, డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కాంబోలో అనౌన్స్ చేసిన చిత్రంలో రాషా తడానీని కథానాయికగా తీసుకోబోతున్నారని ప్రచారం జరిగింది. కానీ ఆ ప్రాజెక్ట్ ఇంతవరకూ పట్టాలెక్కలేదు. అసలు సినిమా ఉందో లేదో కూడా ఎవరికి తెలియడం లేదు. ఇంతలోనే అమ్మడు ఇప్పుడు ఘట్టమనేని వారసుడి సరసన హీరోయిన్ గా కనిపించనుందని అంటున్నారు. 'Rx100', 'మహాసముద్రం', 'మంగళవారం' లాంటి డిఫరెంట్ సినిమాలు తెరకెక్కించిన అజయ్ భూపతి.. జయకృష్ణ కోసం ఓ మంచి ఎమోషనల్ లవ్ స్టోరీని రెడీ చేశారట. ఒకరిద్దరు పెద్ద నిర్మాతలు కలిసి ఈ నట వారసుడిని లాంచ్ చేసే బాధ్యత తీసుకున్నారని టాక్. సెప్టెంబర్ నెలాఖరున, లేదా అక్టోబర్ లో ఈ సినిమా సెట్స్ పైకి రానుందని అంటున్నారు. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్, మ్యూజిక్ సిటింగ్స్ జరుగుతున్నాయి. త్వరలోనే ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటిస్తారేమో చూడాలి.

# 'రాగిణి'గా తమన్నా..



సినిమా ఇండస్ట్రీలో ఎప్పటికప్పుడు కొత్త ప్రయోగాలు చేస్తూ అభిమానులను ఆశ్చర్యపరుస్తున్న మిల్కీ బ్యూటీ తమన్నా, ఇప్పుడు మరో సెన్సేషనల్ ప్రాజెక్ట్‌లో అడుగుపెట్టబోతుందట. బాలీవుడ్‌లో సంచలనం సృష్టించిన 'రాగిణి MMS ఫ్రాంచైజీ మూడో భాగంలో తమన్నా హీరోయిన్‌గా వస్తుందనే టాక్ ఫిలిం నగర్లో గట్టిగా వినిపిస్తోంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ గురించి ఏక్తా కపూర్‌తో తమన్నా చర్చలు జరిపిందని, ఇద్దరూ పాజిటివ్‌గా ఉన్నారని సమాచారం. సన్నీ లియోన్ చేసిన లి'రాగిణి MMS 2' లో బోల్డ్ రోల్ గుర్తుండేలా నిలిచింది. ఇప్పుడు తమన్నా కూడా కంఫర్ట్ జోన్లను బ్రేక్ చేసి బోల్డ్ రోల్‌కి సిద్ధమవుతుందని టాక్ వినిపిస్తోంది.

గతంలో ఇండియన్ సినిమాలంటే ఫ్యామిలీ సెంటిమెంట్, లవ్ స్టోరీలు వచ్చేవి. అప్పుడప్పుడు క్రైమ్ థ్రిల్లర్లు సందడి చేసేవి. అయితే మారుతున్న కాలంతో పాటు మన ఇండస్ట్రీ కూడా మారిపోయింది. హాలీవుడ్ రేంజులో యాక్షన్ థ్రిల్లర్లు, అడల్ట్ మూవీలు తెరకెక్కుతున్నాయి. పాతతరంలో పద్ధతిగా చీరలు, లంగావోణీలు కట్టుకుని కనిపించే హీరోయిన్లు ఇప్పుడు స్కర్టు, బికినీలు వేసుకుని అందాలు ఆరబోస్తున్నారు. పాత సినిమాల్లో వ్యాంప్ పాత్రలు, ఐటెమ్ సాంగ్స్‌కి ప్రత్యేక తారలు ఉండేవారు. తెలుగులో అయితే జ్యోతిలక్ష్మి, జయమాలిని, సిల్క్‌స్మిత, అనురాధ, అల్ఫొన్సా లాంటి వారు ఉండేవారు. ఇప్పుడైతే హీరోయిన్లే ఐటెమ్ సాంగ్స్ చేసేస్తున్నారు. ఇక బాలీవుడ్‌లో అయితే వేరే చెప్పనక్కర్లేదు. సినిమాల్లో ఎక్స్‌పోజింగ్, మితిమీరిన శృంగార సన్నివేశాలు కనిపిస్తుంటాయి. ఆ కోవలోనే వచ్చిన చిత్రం 'రాగిణి MMS 2'. ఇందులో శృంగార తార సన్నీలియోన్ రెచ్చిపోయి నటించింది. కమర్షియల్‌గానూ విజయం సాధించిన ఈ మూవీ సన్నీలియోన్‌కి బాలీవుడ్‌లో మంచి బ్రేక్ ఇచ్చింది. అంతకుముందు వచ్చిన 'రాగిని ఎంఎంఎస్' చిత్రానికి సీక్వెల్‌గా తెరకెక్కిన ఈ మూవీని బాలాజీ మోషన్ పిక్చర్స్, ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై జయసింహ గుప్తా, సునీల్ మౌర్య ప్రదాన్ కలిసి నిర్మించారు. దీనికి భూషణ్ పటేల్ దర్శకత్వం వహించారు.

తాజాగా ఈ చిత్రానికి కొనసాగింపుగా 'రాగిణి ఎంఎంఎస్ 3'ని తెరెక్కించే పనిలో మేకర్స్ ఉన్నారట. ఈ మూవీలో మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా నటించనుందన్న వార్త హల్‌చల్ చేస్తోంది. రెండో భాగంగా సన్నీలియోన్ చూపించిన గ్లామరస్ అండ్ బోల్డ్ ప్రజెన్స్‌ని ప్రేక్షకులు ఇప్పటికీ మరిచిపోలేదు. మరి ఇప్పుడు మూడో భాగంలో నటించనున్న తమన్నా ఏ మేరకు ఆకట్టుకుంటుందోనని బాలీవుడ్ వర్గాలు గుసగుసలాడుతున్నాయి. దీనిపై నిర్మాత ఏక్తా కపూర్‌తో తమన్నా చర్చించిందని, ఇద్దరూ దీనిపై పాజిటివ్‌గా ఉన్నారని తెలుస్తోంది.

# ఎన్టీఆర్‌తో కలిసి నటిస్తా





'బాణం' చిత్రంతో వెండితెరకు పరిచయమై విభిన్న చిత్రాలతో ఎంతో ప్రేక్షకుల్ని అలరిస్తూ వస్తున్నాడు నారా రోహిత్. సోలో, రౌడీ ఫెలో, అసుర, శంకర, అప్పట్లో ఒకడుండేవాడు, ప్రతినిధి, ఆటగాళ్లు, ప్రతినిధి 2, భైరవం.. తదితర చిత్రాలతో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ సొంతం చేసుకున్నాడు. ప్రస్తుతం ' సుందరకాండ 'తో ప్రేక్షకుల్ని పలకరించేందుకు వస్తున్నాడు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహించాడు. నారా రోహిత్‌కు జంటగా శ్రీదేవి విజయ్‌కుమార్ నటిస్తోంది. ఆగస్టు 27న ఈ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో నారా రోహిత్ వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ జోరుమీదున్నారు. అనేక అంశాలపై తన అభిప్రాయాలు చెబుతూ కొద్దిరోజులు తెగ వైరల్ అవుతున్నారు. 'వార్ 2' కంటే 'కూలీ' మూవీయే బాగుంది. అందుకు 'వార్ 2' చూడొద్దని నా ఫ్రెండ్స్‌కి చెప్పాను' అని నారా రోహిత్ అన్నట్లుగా వార్తలు వచ్చాయి. తాజా దీనిపై ఓ ఇంటర్వ్యూలో ఆయనకు ప్రశ్న ఎదురుకాగా ఆయన సమాధానమిచ్చారు. 'వార్ 2' కాంట్రవర్సీ నా దృష్టికి వచ్చింది. కానీ నేను ఆ ఆడియో వినలేదు. దాని గురించి స్పందించాలని కూడా అనుకోవడం లేదు. ఎన్టీఆర్‌తో నాకు మంచి స్నేహం ఉంది. మంచి కథ దొరికితే ఎన్టీఆర్‌తో కలిసి నటించేందుకు నేను సిద్ధమే' అని చెప్పుకొ చ్చారు నారా రోహిత్. 'వార్ 2' వివాదంపై నారా రోహిత్ స్పందించ డంతో ఈ వివాదం ఇక్కడితో ముగిసే అవకాశముంది. మూవీ గురించి మాట్లాడుతూ.. 'సుందరకాండ' మూవీ కుటుంబ సమేతంగా చూడాల్సి న సినిమా. ఇందులో లవ్‌తో ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా ఉంటాయి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,